Vol/సంపుటి: 1 | No./సంచిక: 311 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శుక్రవారం, 09 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

అవినీతి పనులపైనే జగన్ దృష్టి

- 11న విశాఖకు రానున్న అమిత్ షా
- పదిన కాళహస్తిలో నడ్డా బహిరంగ సభ
- జీజేపీ నేత సీఎం రమేష్ వెల్లడి

2లో..

కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కరెంట్ కోతలే..

- తెలంగాణాను నట్టేట ముంచడం ఖాయం
- జడ్చర్లలో డబుల్ ఇళ్ల ప్రారంభంలో మంత్రి కేటీఆర్
- పాలమూరు అంటే ఒకప్పుడు వలసలు
- ఇప్పుడు మాత్రం పచ్చని పంటలతో వ్యవసాయం
- రాష్ట్ర అభివృద్ధికి ఇదే నిదర్శనం
- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణానికి కేటీఆర్ భూమిపూజ

జడ్చర్ల,మహబూబ్‌నగర్, జూన్ 8 (యదార్థ వాది) కాంగ్రెస్ ఓటు వేస్తే మళ్లీ రూ.200 పెన్షన్, 3 గంటల కరెంటు వస్తుందని మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. కరెంట్ కోతలు,పెన్షన్ల కోతలు తప్పవన్నారు. వారిని నమ్ముకుంటే నట్టేట ముంచి పోతారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వారు మంచిచేస్తే మళ్లీ యాత్రల పేరుతో ఎందుకు వస్తారని అన్నారు. జడ్చర్లలో డబుల్ బెడ్రూం ఇండ్లకు మంత్రికెటీఆర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పెన్షన్ కూడా సరిగా వచ్చేది కాదన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోనే 32,477 మందికి నెలకు రూ.2వేలు, రూ.3వేల చొప్పున ఆసరా పెన్షన్లు ఇచ్చి.. పెద్ద మనుషుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నది తెలంగాణ ప్రభుత్వం కాదా? కాంగ్రెస్ హయాంలో సంవత్స రానికి రూ.800కోట్లు పెన్షన్లకు ఖర్చు చేస్తే.. తెలంగాణ ప్రభుత్వంలో 46లక్షల మందికి సంవత్సరానికి రూ.12వే లకోట్లు ఖర్చు చేస్తున్నాం. మేము చెప్పేదైతే కాంగ్రెస్ నాయకులు లెక్కలతో వస్తే లక్ష్మారెడ్డి చర్చలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.ఏ రంగంలో చర్చకు వస్తరో రండి. మీరు చేసి ఉద్దా రకమేంది. మేం చెడగొట్టిందేది. మేము అన్నీ బాగుచేశాం. కానీ ఇవాళ నోటికి వచ్చిన బూతులు మాట్లాడుతున్నరు. జడ్చర్లలో కాంగ్రెస్ అభివృద్ధి కనిపిస్తలేదా అని నిలదీసారు. జడ్చర్లను గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా చేసేందుకు త్వరలోనే అదేశాలిస్తాం. ఎమ్మెల్యే కోరిక మేరకు రూ.30కోట్ల నిధులు త్వరలోనే విడుదల చేస్తాం. సీఎం కేసీఆర్ రాక ముందు చెరువు, సాగునీరును ఎవరూ పట్టించుకోలేదు. రైతాంగం కరెంటు రాక ఆకాశం వైపు చూసుకుంటే ఉండే పరిస్థితుల్లో అప్పులపాలై సచ్చిపోయినా ఎవరూ పట్టించుకోలే. కేసీఆర్ వచ్చాక ముఖ్యమంత్రి, ఏ ప్రధానమంత్రి చేయని ఆలోచన చేశారు. వానాకాలం నాట్లు వేసే టైమ్ వచ్చిందంటే రైతుబంధు మీ ఖాతాల్లో పడుతోందన్నారు. ఎకరం పొలం ఉంటే

మిగతా 2లో..

దేశంలో కొత్తగా 50 వైద్య కళాశాలలు

ఏపీలో 5, తెలంగాణలో 13 ఏర్పాటుకు అనుమతి

న్యూ ఢిల్లీ జూన్8(యదార్థవాది)దేశంలో కొత్తగా మరో 50 వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 5, తెలంగాణకు 12 కొత్త కాలేజీలకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు, మచిలీ పట్నం, నంద్యాల, రాజమహేంద్రవరం, విజయన గరం జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వ ర్యంలోనే ఏర్పాటు కానున్నాయి. 2023'24 విద్యా సంవత్సరం నుంచి ఒక్కో కాలేజీలో 150 సీట్లతో మొదలవుతాయని కేంద్ర వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ౧౩లంగాణలో.. తెలంగాణలోని మేడ్చల్, వరంగల్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీం నగర్, ఖమ్మం, అసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికా రాబాద్, జనగాం, హైదరాబాద్‌లలో కొత్త కళాశా లల ఏర్పాటుకు కేంద్రం ఆమోదించింది. మేడ్చల్ మల్కాజిగిరిలో అరుం దతి ట్రస్ట్, మేడ్చల్‌లో సీఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో కొలంబో ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఏర్పాటు కానున్నాయి. మిగిలిని అన్ని కాలేజీలను ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది.

సీఎం జగన్‌ను కలిసిన క్రికెటర్ అంబటి

అమరావతి జూన్8(యదార్థ వాది) క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న క్రికెటర్ అంబటి రాయుడు సీఎం జగన్‌ను కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాయంలో ముఖ్యమంత్రి

మిగతా 2లో..

స్వచ్ఛ ఆటోలకు మహిళా డ్రైవర్లు

36 మున్సిపాలిటీలకు ఈ-ఆటోలు.. జెండా ఊపి ప్రారంభించిన సీఎం జగన్

అమరావతి జూన్8(యదార్థవాది)మున్సిపాలిటీల్లో చెత్త సేకర ణకు అవసరమైన ఈ ఆటోలను గురువారం సీఎం వైఎస్ జగన్ జెండా ఊపి ప్రారంభించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద సిఎం జగన్ 36 మున్సిపాలిటీలకు ఈ ఆటోలను పంపిణీ చేశారు. 36 మున్సిపాలిటీలకు రూ.4.10 లక్షల విలువైన 516 ఈ'ఆటోలను మొత్తం రూ.21.18 కోట్ల వ్యయంతో కొనుగోలు చేశారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద 123 మున్సిపాలిటీల్లో తడి, పొడి చెత్త బుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. రూ. 72 కోట్లతో 40 లక్షలకు పైగా కుటుంబాలకు బుట్టలను పంపిణీ చేశారు.గ్రేడ్ 1 , ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2500 పెట్రోల్, డీజీల్, సీఎన్ జీ వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఈ ఆటో సామర్థ్యం 500 కిలోలు. మహిళా సాధికారత కు పెద్ద పీట వేస్తూ 'ఈ' ఆటోల' డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వ నున్నారు. ఇదిలావుంటే చిన్న మున్సిపాలిటీలకు ఆర్థిక భారం తగ్గించాలని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ఆటోలను ప్రారంభించారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం క్లాప్ కార్యక్రమంలో భాగంగా ఈ'ఆటోలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పరిపాలన

మిగతా 2లో..

మానవ జీవితంలో విశ్వసనీయ సహచరుడు

అధ్విక కృత్రిమ మేధో సంభాషణకు కృషి గీతమ్ విద్యార్థి వంశీకి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు

హైదరాబాద్ జూన్ 8 (యదార్థవాది) గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో సీఎస్ఈ (ఏఐ అండ్ ఎంఎల్) రెండో ఏడాది చదుతున్న విద్యార్థి దేవరాజు వంశీ కృష్ణంరాజు అరుదైన ఘనత సాధించి హార్వర్డ్లు ఆకర్షించారు. 'అధ్విక' పేరుతో కృత్రిమ మేధ (ఏఐ) సంభాషణ బాట్ల చేసిన కృషికి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్, లండన్ లో చోటు దక్కించు కున్నారు. ఈ విషయాన్ని గీతం అధ్యాపకులు డాక్టర్ అనిత, డాక్టర్ త్రినా థరావులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. అధ్విక కృత్రిమ మేధ సంభాషణ బాట్ అనేది సహజమైన, ఆకర్షణీ యమైన సంభాషణలను సులభతరం చేయడానికి అత్యాధునిక సాంకేతికను ప్రభావితం చేసి ఒక గొప్ప ఆవిష్కరణ. ఇది తనదైన సొంత అధునాతన భాషా మోడల్ తో కూడిన అద్భుతమైన వాయిస్ అసిస్టెంట్. ఇది మన పనులను నిర్వహించే విధానంలో

మిగతా 2లో..

పార్టీ ఇన్‌చార్జీలు గొట్టంగాళ్లు

- తనకు చిర్రెత్తితే పార్టీ మారే విషయం ఆలోచిస్తా
- మహానాడుకు ఆహ్వానం అందలేదు
- అన్ని పార్టీల వారు నాతో బాగా ఉంటారు
- విజయవాడ ఎంపి కేశినేని నాని ఘాటు వ్యాఖ్యలు

2లో..

పార్టీ పరిధిలో ఉన్న అన్ని అంశాలపై చర్చించి, ఆ తర్వాత ఒక నిర్ణయానికి వస్తామని ఆయన తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే పార్టీ ముఖ్యనేతలతో చర్చించామని, ఇంకా కొన్ని అంశాలపై చర్చించాల్సి ఉందని ఆయన అన్నారు. ఈ నెల 12న మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

జగన్‌ను కలిసిన క్రికెటర్ అంబటి

మొదటిపేజీ తరువాయి..

వైఎస్ జగన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్, క్రికెటర్ అంబటి రాయుడు కలిశారు. బీఏఓఏ ప్రోపేగా గెలిచిన సీఏసీకే టీంను అభినందించిన ముఖ్యమంత్రి అభినందించారు. ఇటీవల బీఏఓఏ ట్రోఫీ గెలుచుకున్న చెన్నై సూపర్ కింగ్స్, ట్రోఫీని ముఖ్యమంత్రికి చూపించారు. సీఏసీకే ప్రాంచైజీ ఓనర్ ఎన్.శ్రీనివాసన్ కుమార్తె రూపా గురునాథ్, అంబటి రాయుడు, సీఏసీకే టీం సభ్యుల ఆటోగ్రాఫ్‌తో కూడిన జెర్సీని ముఖ్యమంత్రికి రూపా గురునాథ్, అంబటి రాయుడు బహూకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి కాసేపు ముచ్చటించారు. అంబటి రాయుడుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడినట్లుగా తెలుస్తోంది. ఏపీలో క్రీడారంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా క్రీడలను ప్రోత్సహించడానికి తాను ఆసక్తిగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి అంబటి రాయుడు వివరించారు. వారి సూచనల మేరకు పటిష్టమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీఎం చామీ ఇచ్చారు. చెన్నై సూపర్ కింగ్స్ టీం యజమాని శ్రీనివాసన్, ఆయన చెన్నై సిమెంట్స్ అధినేత.. సీఎం జగన్ తో ఆయనకు వ్యాపార సంబంధాలు ఉన్నాయి. ఈ చొరవతోనే ట్రోఫీని తాడేపల్లికి తీసుకు వచ్చినట్లుగా చెబుతున్నారు. మరోవైపు అంబటి రాయుడు గతంలో బీఏఓఏ ఆడుతున్న సమయంలో కూడా ఓ సారి హఠాత్తుగా తాడేపల్లికి వచ్చి సీఎం జగన్ ను కలిశారు. అప్పట్లోనే ఆయన వైసీపీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. బీఏఓఏ ముగిసిన తర్వాత అంబటి రాయుడు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. రాజకీయాల్లోకి వస్తారన్న ప్రచారం జరుగుతోంది. అయితే తాజా భేటీలో రాజకీయాల చర్చ జరిగిందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు.

పనులు కావాలంటే అమ్మాయిలను పంపాలి

హైదరాబాద్ జూన్8(యదార్థవాది) లైంగిక ఆరోపణల్లో చిక్కుకున్న బెల్లంపల్లి ఓఅఓఏన్ ఎమ్మెల్యేకు ఆ విషయంలో మరో షాక్ తగిలింది. భారితురాలు అయిన శేజల్ ధర్నోలోని జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో తాజాగా వారు స్పందించారు. ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయించాలని జాతీయ మహిళా కమిషన్ అధికారులు తెలంగాణ డీజీపీకి లేఖ రాశారు. శేజల్ ఫిర్యాదుపై విచారణ జరపాలని ఆదేశించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేఖలో ఆదేశించింది. మరో 15 రోజుల్లో దీనిపై అప్‌డేట్ ఇవ్వాలని కమిషన్ లేఖలో స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా దుర్గం చిన్నయ్యపై శేజల్ లైంగిక ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. న్యాయం కోసం ఆమె జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించింది. ఎట్టకి నుంచో వారికి ఫిర్యాదు చేయాలని ప్రయత్నిస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ఈ విషయం కొనసాగుతోంది. అయితే, అరెస్ట్ చేయరో అయిన శేజల్ మరో సెల్ఫీ వీడియో విడుదల చేసింది. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేరు ప్రస్తావించకుండా ఆయనపై ఆరోపణలు చేసింది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్వార్టర్స్ రూమ్ నెంబర్ 404లో మంచు సిద్ధిగా కూడా ఏర్పాటు చేశారని ఆరోపణలు చేసింది. తన దగ్గర ఉన్న ఆధారాలను పోలీసులు టీవీలో చేశారని చార్జిషీట్ కూడా సంచలన ఆరోపణలు చేసింది. తన దగ్గర ఇంకా ఆధారాలు ఉన్నాయని, ఎమ్మెల్యే అనుచరులు మాత్రం ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని వాపోయింది. మనుషులు చేయించుకోవాలంటే తన వద్దకు అమ్మాయిలను పంపాలని ఎమ్మెల్యే అన్నారని, తాను అందుకు నిరాకరించడంతో తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎంతమోసాలు చేసిన న్యాయం జరగక పోవడంతోనే ఆత్మహత్యయత్నం చేశానని, ధర్నోలో కూడా తమకు న్యాయం జరగకుండా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అడ్డుకుంటున్నారని ఆరోపించింది. న్యాయం జరిగేంతవరకు ధర్నో విరమించేదిలేదని శేజల్ తెల్చి చెప్పింది. శేజల్ ఇటీవల ధర్నోలోని తెలంగాణ భవన్ వద్ద విషం తాగిన సంగతి తెలిసిందే. వెంటనే ఆమెను ఎయిమ్స్ కు తరలించి చికిత్స అందించారు.

పార్టీ ఇన్చార్జులు గొట్టంగాళ్లు

విజయవాడ జూన్ 8(యదార్థవాది)ఎంపీ కేశినేని నాని నేడు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను తెలుగుదేశం పార్టీలో సభ్యుడిని మాత్రమేనన్నారు. తనకు ఎటువంటి పదవులూ లేవన్నారు. నాకు ప్రజల్లో మంచి పేరు ఉంది కాబట్టే అన్ని పార్టీల్లో నా పేరుకు చర్చ సాగుతోంది. ప్రస్తుతం నాకు పార్టీ మాత్రే ఆలోచన లేదు.. చిట్టిక్షే అప్పుడు అలోచిస్తా అని కేశినని నాని తెలిపారు.గరువారం నాడిక్కడ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిస్తానంపై కేశినే నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీక్ట్ ట్యాంకర్తన ప్రారంభించిన సందర్భంగా విజయవాడలోని తన ఆఫీస్ వద్ద కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ప్రయార్టీ లేదన్నట్లుగానే మాట్లాడిన నాని మహానాడుకు తనను ఆహ్వానించలేదన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి కూడా ఆహ్వానం అందలేదన్నారు. ఓ పొలిట్ బ్యూరో సభ్యుడు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు అన్నెన్యాయుడు వచ్చారని అయినా తనను పిలవలేదన్నారు. మహానాడుకు ఆహ్వానం కూడా అందలేదన్నారు. విజయవాడ ఆఫీస్ ఓపెనింగ్‌కి కూడా పిలవ లేదన్నారు. ప్రజలకు ఎలాంటి సంకేతాలు ఇస్తున్నామని ప్రశ్నించారు. పార్టీ ఇన్‌ఛార్జ్‌లు ఎవరు గొట్టంగాళ్లని వ్యక్తిగా చేశారు. వేరే పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి. తాను ఏ లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానో తనకు తెలుసు అన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినా తాను మాత్రం ప్రజల కోసం పని చేస్తున్నాను కేశినే నాని అన్నారు. ప్రజలకు కోరుకుంటే ఇంటింటిలోగా పోలీ చేసి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ కేంద్ర హోం మత్రి అమిత్ షా, టీడీపీ అధినేత చంద్రబాబు కలియుకై తాను ఏమిటి చెప్పలేనన్నారు. అవినవ్ర విషయంలో తాను పార్టీలు చూడలేనన్నారు. అందరిని కలుపుకుని ప్రజల కోసం పనిచేస్తానన్నారు. ఎవరో ఏదో తన మీద ప్రచారం చేసినంత మాత్రాన వాళ్లకు అధికారం ఇవ్వలేదని, తాను ఏది చేసినా మెచ్చుకునే వాళ్లు, తిట్టుకునే వాళ్లు ఉంటారన్నారు. తాను రాజకీయాల్లో ఏం చేస్తానో దాని పై తనకు స్పష్టత ఉందని కేశినని నాని తెలిపారు. మోదీ, చంద్రబాబు, జగన్‌లను మించిన, దెదుగా చూసేవాళ్లు ఉంటారు. సోషల్ మీడియాలో వాళ్లు ఏదో ప్రచారం చేస్తే నాకు సంబంధం లేదు. ప్రజాప్రతినిధిగా గెలిచక ప్రాంతం, ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తా. నా గురించి ఎవరేమి అనుకున్నా నేను పట్టించుకోను. ప్రజలు కోరుకుంటే పార్టీ నీటు ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా గెలుస్తా అని నాని అన్నారు. అంతమంగా గెలుపోటములు ప్రజలు నిర్ణయిస్తారు. నా పార్టీ కార్యాలయంపై ఖ్యాతను చూడండి. నన్ను తిట్టినోళ్ల ఫొటోలు కూడా నా పెక్కిలో ఉన్నాయి. అసలు పార్టీలో ఎవరు ఎవరు...? వాళ్లంతా గొట్టంగాళ్లు. విజయవాడ ప్రజలంతా నాకో కంపర్ట్ బుల్‌గా ఉన్నారు అని కేశినే నాని అన్నారు. ధర్నోకి చంద్రబాబు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. బాధ్యతగా వెళ్లి మా అభిమానం కలిశాను. టీజీపీ, టీటీపీ పొత్తు పై స్పందించే స్థాయి నాది కాదు. గత కార్నాటేషన్ ఎన్నికల్లో తనను పార్టీ వాళ్లే గొట్టంగాడని, చెప్పుతో కొడతానని తిట్టిన విషయాన్ని నాని గుర్తు చేశారు. దీన్ని ప్రజలు బర్తం చేసుకుంటే చాలన్నారు. లేకపోయినా నష్టం లేదని అభిప్రాయపడ్డారు. విజయవాడ ప్రజలు తనతో చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉన్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు,ఒక రాజ్యసభ సభ్యుడు ఉన్నప్పటికీ రామ్మోహన్ నాయుడికి ఉన్న ప్రయార్టీ ఎవరికీ లేదన్నారు. వేరే వాళ్ల పాత అక్కడ ఏమీ కనిపించ లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎందుకని విలేకర్లు ప్రశ్నిస్తే ఈ విషయాన్ని చంద్రబాబునో అచ్చెన్నాయుడినో అడగాలని సూచించారు. తన వెంట ప్రజలు ఉన్నారని ప్రజల కోసం పని చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పొమునలేక పోగొట్టుకు న్నారా అంటే దానికి కూడా అడగాలన వాళ్లను అడగాలన్నారు. ప్రజలు అనుకుంటే ఇండిపెం డెంట్‌గా గెలుస్తానన్నారు. బెజవాడ తెలుగు దేశం పార్టీకి చెందిన పాపమెంట్ సభ్యుడు కేశినే శ్రీనివాస్ (నాని) వ్యవహారం తీవ్ర స్థాయిలో చర్చనీయాశంగా మారుతోంది. మైనింగ్ కాంగ్రెస్ పార్టీకి బెజవాడ పాపమెంట్ స్థానం నుంచి నాని పోటీ చేస్తారంటూ పొలిటకల్ వాట్సాప్ గ్రూపుల్లో తిరుగుతోంది.

మానవ జీవితంలో విశ్వసనీయ సహచరుడు

మొదటిపేజీ తరువాయి..

విప్లవాత్మక మార్పులు చేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి రూపొందించారు. విస్తృతమైన సామర్థ్యంతో, వివిధ పనులను సులభతరం చేయడానికి, సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి అధిక మన దినచర్యలో సహకరిస్తుంది అని వారు వివరించారు. ఈ-మొబిల్ కంపెనీ చేయడం, పంపరం నుంచి రిమైండర్లను సెట్ చేయడం, చేయాల్సిన పనులజాబి తాను రూపొందించడం వరకు అధిక ఓ విశ్వసనీయ సహచరుడవుతారు. ప్రతి పదాన్ని చూసి చిన్నదనేవిధానికి స్పష్టపరికి, నుంచి పదాలతో రాయి గరిగేందుకు ఇది సహక రిస్తుందని వారు తెలిపారు. వర్డ్ డాక్యు మెంట్లోనా పీడీఎఫ్ అయినా, మన ఆలోచనకు అనుగుణంగా అధిక మాటిని, నిర్ణాతాత్మకంగా, వృత్తిపరంగాపాఠాల్లో చేసిన పెద్దగా మార్చి, మన విలువైన సమయం, కృషిని అదా చేస్తుందని గీతం అధ్యాప కులు వివరించారు.ముఖ్యమైన సలహాలు లేదా గడువులను మనం మర్చిపోకుండా అధిక గుర్తుచేస్తుందని, దాని సహాజమైన ఇంటర్ఫేస్, ఇంటిలిజెంట్ అల్గా రిథమ్‌తో మన ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉండడమే గాక, గరిష్ట ఉత్పాదకత కోసం మన రోజువారీ కార్యకలాపాలను సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. అధిక నిరంతరం మన పరిసర వర్గల నుంచి నేర్చుకుంటుంది, కాలక్రమేణా మన ప్రత్యేక రచన శిలి, పదజాలం, ప్రాధాన్యతలను అర్థం చేసు కుంటుంది, ఇది మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవనానికి ఓ తోడుగా పనిచేస్తుందని అధ్యా పకులు వివరించారు.తాను ఈ స్థాయి ప్రశంస అందుకోవడానికి నిరంతరం తనను మద్దతుగా నిలిచిన అధ్యాపకులకు వంశీ కృతజ్ఞతలు తెలియజేయడమే గాక, వారి అమూల్య మార్గదర్శనం, ప్రోత్సాహం లేకుండా ఉంటే, ఈ విజయం సాధ్యమయ్యేది కాదని అన్నట్లు వారు తెలిపారు. హార్వర్డ్ వరల్డ్ రికార్డ్ పొందిన వంశీ కృష్ణరాజాను గీతం హెదరాబాద్ అనుపు ఉపకులపతి ప్రొఫెసర్ దీపక్ మన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డెరక్టర్ ప్రొఫెసర్ ఏ. రామశాస్త్రి, అసోసియేట్ డెరక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతామాయ్య, సీఎసీఈ విభాగాధిపతి సునీల్ సంకుమార్ కవలచ్, రెసెసెర్ డెరక్టర్ డీవీవీ ఎస్‌ఆర్ వర్మ తదితరులు ప్రశంసించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అవినీతి పనులపైనే జగన్ దృష్టి

తిరుపతి జూన్ 8(యదార్థవాది) కేంద్రమంత్రి అమిత్ షా విశాఖ పర్యటన ఈనెల 11న తేదీకి మారు చేయడం జరిగింది, ఆ రోజు ఉదయం కోయంబత్తూరు బహిరంగ సభలో పాల్గొని అనంతరం విశాఖ సభలో పాల్గొంటారని బీజేపీ నేత సీఎం రమేష్ తెలిపారు. గరువారం ఆయన తిరుపతిలో మాడియాతో మాట్లాడుతూ ఈ నెల 9న తేదీ సాయంత్రం జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తిరుపతికి చేరుకుంటారని, ప్రధాని మోదీ పాలనలో జరిగిన అభివృద్ధిని 10వ తేదీ క్రీకాళహస్తిలో జరిగే బహిరంగ సభలో నడ్డా వివరిస్తారన్నారు. హైడ్రోజన్‌ను తయారు చేసి ఇంధిర్ వే చేసి స్థితికి ఇండియా చేరుకుంటున్నారు. జగన్ కు ఒకే ఒక్క అవకాశం ఇచ్చి నందుకు ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ముఖ్యమంత్రి దృష్టి పెట్టకుండా అవినీతికి అవకాశం ఉన్న వాటిపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. రాబోయే రోజుల్లో దక్షిణ భారతదేశంలో బీజేపీ నీట్టు ఎంచుకునే దాంపై దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. అంధ్రపదేశ్‌లో రాబోయే రోజుల్లో ఏర్పడబోయే ప్రభుత్వంలో బీజేపీ పాత్ర కచ్చితంగా ఉంటుందని సీఎం రమేష్ స్పష్టం చేశారు. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గం అయిన తిరుపతి నుంచి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా క్రీకాళహస్తిలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. చిత్తూరు జిల్లా నేతలతో సమావేశం అనంతరం బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొంటారని విష్ణు వర్ధన్ తెలిపారు.

స్వచ్ఛ ఆటోలకు మహిళా డ్రైవర్లు

మొదటిపేజీ తరువాయి..

వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా సీఎం జగన్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. 36 మున్సిపాలిటీలకు 516 ఈ' ఆటోలను పంపిణీ చేశామన్నారు. రెండవ విడత మరిన్ని ఈ ఆటోలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే 123 మున్సిపాలిటీలలో 40 లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లో 120 లక్షల చెత్తబుట్టలను పంపిణీ చేశామన్నారు. గ్రేడ్'1 అపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 ఫెట్టోల్, డీజిల్, సీఎన్జీ గార్బేజ్ టిప్పర్ల వినియోగం జరుగుతోందన్నారు. ఇప్పటికే గుంటూరు, విశాఖపట్నంలలో నెస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టుల ప్రారంభమయ్యాయని అంధ్రా చెప్పారు. త్వరలో రోజుకు 400 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మరో ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం 71 సమాకృత మున వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుల, తడి చెత్త నిర్వహణకు 29 చేస్తే టూ కంపోస్ట్, పదే పదే చెబుతున్నాం వెయ్యి నోటు రాదు 500 రూపాయల నోటు పోదు అని తేల్చి చెప్పారాయన. ఈ విషయాలు ప్రజల్లో ఉన్న గందరగో ళాంను తొలిగించాల్సిన బాధ్యత మీడియాపై ఉందని శక్తికాంత్ దాస్ అన్నారు. ప్రస్తుతానికి మార్కెట్ లో అతిపెద్ద నోటు 500 రూపాయల మాత్రమే అని అదే కంటిన్యూ అవుతుందని, ధ్వన్ని వెనక్కి తీసుకునే ఆలోచన అస్సలు లేదని వెల్లడించారు. ఇకపోతే రెండువేల నోటు రద్దుతోరెండు వేల నోట్లు బ్యాంకులకు క్యూ కట్టాయి.రెండు వేల నోట్లను ఆర్బీఐ ఉపసంహరించుకున్న తర్వాత దేశంలోని బ్యాంకుల్లో ప్రజలు రెండు వేల నోట్లను జమ చేసేందుకు పోటెత్తారు. ఇప్పటివ రకు దేశంలో నర్కుల్‌సెషన్ లో ఉన్న రెండు వేల నోట్లలో 35 శాతం తిరిగి బ్యాంకులకు వచ్చేశాయని ఆర్బీఐ ప్రకటించింది. రిజర్వ్ బ్యాంకు మే 19న తేదీన రెండు వేల నోట్లను ఉపసంహరించుకుంది. ప్రజలు తమ వద్ద ఉన్న రెండు వేల నోట్లను మే 23 నుంచి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకుల్లో మార్చు కోవచ్చని తెలిపింది. దాంతో ప్రజలు తమ వద్ద ఉన్న రెండు వేల నోట్లను బ్యాంకుల్లో జమ చేయడం, మార్చుకోవడం ప్రారంభించారు. దీంతో ఇప్పటి వరకు 35శాతం రెండు వేల నోట్లు బ్యాంకులకు వచ్చేశాయని ఆర్బీఐ తెలిపింది. మార్చి 31 నాటికి దేశంలో 2 వేల రూపాయల నోట్లు సుమారు 181 కోట్లు ఉన్నాయి. వీటి విలువ సుమారు 3.62 లక్షల కోట్లు. వాటిలో ఇప్పటివరకు 35 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల్లో జమ అయ్యాయి. 2016లో ఆర్బీఐ రెండు వేల నోటును చలామణిలోకి తీసుకువచ్చింది. 2016 నవంబర్ 8న అప్పటివరకు చెలామణిలో ఉన్న రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేసింది. నగదుకు కొరత రాకుండా ఉండేందుకు రూ. రెండు వేల నోట్లను ప్రవేశపెట్టింది. మిగతా డినామినేషన్లలో నగదు అవసరమైనంత మేరకు వ్యవస్థలో అందుబాటులోకి వచ్చిన తరువాత క్రమంగా రూ. రెండు వేల నోట్లను తగ్గించింది. ఇక 2019 నుంచి ఆర్బీఐ రూ. 2 వేల నోట్లను ముద్రించడం కూడా ఆపేసింది.

విద్యారంగ సమస్యలు పరిష్కరించుకోవాలి

అధికారులకు సీఎం జగన్ సూచన

అమరావతి,జూన్8(యదార్థవాది): విద్యాశాఖపై క్యాంపు కార్యాలయంలో ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు అమలు తీరు, వాటి పురోగతిని సీఎంకు అధికారులు వివరించారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండేలా చూసుకోవాలని, వచ్చే జూన్ నాటికి జూనియర్ కళాశాలలు ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నాడు ' నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని, వరుసగా నాలుగో ఏడాది జగనన్న విద్యాకానుక కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటి దశ నాడు'నేడు ద్వారా పూర్తి చేసుకున్న స్కూళ్లలో ఆరో తరగతి నైపదిన తరగతుల్లో ఎవిసెట్ ప్యానెల్స్ ఏర్పాటుపై కూడా సీఎం సమీక్షించారు. ట్యాబ్‌ల పిసియోగం, అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్ సదుపాయంపై సీఎం సమీక్ష చేశారు. స్కూళ్లలో ఇంటర్నెట్‌తో సౌకర్యం కల్పించేందుకు నిర్వయించారు, ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరిగా స్కూల్‌కు చేరాలని సీఎం అన్నారు. ద్రాపెఇఎల్ లేకుండా ఇన్‌గ్రేషలుగా చర్యలు తీసుకోవాలన్నారు ,ఈ నెల 12న ఉరిగి ప్రారంభం కానున్న పాఠశాలలు.

500 నోటు రద్దు కాదు

ముంబై జూన్ 8 (యదార్థవాది) దేశంలో నోట్ల రద్దు, ఉపసంహరణపై పెద్ద చర్చను ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్న వేళ.. 500 నోటు రద్దు విషయంలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. ప్రజల్లోనూ ఎన్నో సందేహాలతో పాటు వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. మొన్నటికి మొన్న రెండు వేల నోట్ల రూపాయలు ఉప సంహరణ తర్వాత.. వెయ్యి రూపాయల నోట్లు మళ్లీ వస్తాయనే ప్రచారంతో పాటు 500 రూపాయల నోట్లను కూడా రద్దు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీనిపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ గురువారం ఓ ప్రకటన చేశారు. వద్దే రేట్ల విషయంపై జరిగిన సమావేశంలో 500, వెయ్యి నోట్ల ప్రచారంలో కీలక ప్రకటన చేశారు. మళ్లీ వెయ్యి రూపాయల నోట్లను తీసుకు వచ్చే ఉద్దేశం, ఆలోచన అస్సలు లేదని స్పష్టంగా చెప్పారు. అదే విధంగా 500 రూపాయల నోట్లను ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తీసుకునే ఆలోచన సైతం లేదని వివరించారు. ఇలాంటి ప్రచారం ఎందుకు జరుగుతుందో ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదని.. ప్రజలు ఎవరూ ఇలాంటి వార్తలను నమ్మొద్దని సూచించారు.

మోత్కూరు, జూన్ 8 (యుదార్థవాది): నెనకబడిన కుల వృత్తుల వాళ్లు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని చేనేత వృత్తి దారులకు కూడ వర్తింప చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గందు వెంకటనర్సు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన గురువారం పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ బీసీ వర్గాల లోని కుల చేత వృత్తిదారులు పనిముట్ల కొనుగోలు కోసం ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని చేనేత కుల వృత్తిని చేర్చకపోవడం అన్యాయమని,ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నూలు రంగులు,నేసిన బట్టల పై కూడ జీఎస్టీ పేరుతో పన్నులు వేసి,పెరిగిన ధరలతో నేసిన బట్టల అమ్మకాలు లేక ఆర్థిక ఇబ్బందులతో పూటగడవక అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేత కుటుంబాలను ఆదుకోక పోగా,ప్రభుత్వం ప్రకటించిన చేత వృత్తిదారులకు ఆర్థిక సహాయం లో చేనేతను చేర్చక పోవడం అన్యాయమని వెంటనే చేనేత వృత్తిని కూడ చేర్చి వృత్తి పరికరాలతో పాటు, చేనేత బంధు ను కూడ ప్రకటించి,వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత శ్రీమ అమలు చెయ్యాలని ప్రభుత్వన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్య క్రమంలో చేనేత నాయకులు వంగర రాములు,పసునూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టును పరామర్శించిన సంగప్ప

కంఠి, జూన్ 8 (యుదార్థవాది): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండల జర్నలిస్టు కురుమ హాల్లాదను రాష్ట్ర బీజేపీ పార్టీ అధికార ప్రతినిధి జానవాడే సంగప్ప పరామర్శించారు. స్వగ్రామమైన చాప్లెట్(గ్రామంలోని ఇంటికి వెళ్లియోగ క్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని సంగప్ప ఆకాంక్షించారు.ఖేడ్ డివిజన్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్,శ్రీరాం,గోపాల్ రెడ్డి, సంజయ్ పాటిల్ మాణిక్యం, రాజా గౌడ్ పార్టీ లీడర్లు పాల్గొన్నారు.

గడప గడపకు కళ్యాణ లక్ష్మి చెక్కులు

టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సర్పంచ్ ఎదబోయిన రాజు

గంభీరావుపేట, జూన్ 8 (యుదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్సాల గ్రామానికి ఇద్దరు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 100, 116 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను, లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి వైస్ర్ కొండూరు రవీందర్ రావు, సర్పంచ్ రాజు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పుచేసి పెళ్లి చేసేవారని, టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్లలకు మేనమామగా మారి రూపాయల ఒక లక్ష 116 లు, పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేడుగా అందజేస్తున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఆడపిల్లలకు ఒక ఆర్థిక భరోసాగా ఉంటుందని, ఏ ప్రభుత్వం కూడా ఆడపిల్లలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పురం శోభారాణి రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు రాజేందర్ ఎంపీటీసీ గొర్తి బాలామణి, వార్డు సభ్యులు, ఫ్యాక్స్ డైరెక్టర్ రాజేశ్వరరావు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకునూరి రాజేందర్,బాలలక్ష్మి,మండల యూత్ అధ్యక్షుడు రత్నాకర్, గ్రామ యూత్ అధ్యక్షులు నాగరాజు, సీనియర్ నాయకులు గొర్తి కిషోర్, బత్తిని శ్రీహరి, దాత్రా భోయిన తిరుపతి,మధు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 8 (యుదార్థవాది): జీవీఎంసీ 44వ వార్డు పరిధి అభిద్ న గర్ వద్ద వార్డ్ కార్పొరేటర్ బాజాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 96 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి ఆధునికరణ పనులకు ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు సందర్శించి ఆయన ఏర్పాటుచేసిన సోలార్ లాంప్ ని పరిశీలించారు. రహదారి అభునీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో అభి, ఖాన్, కిషోర్, బాక్సర్ వెంకట్రావు బాపూరావు గోపిరెడ్డి అదినారాయణ కే.నాగమణి,శ్యామల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత టీబీ ఎక్స్ రే శిబిరం

జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డా.రవీందర్ యాదవ్

తాండూరు, జూన్ 8(యుదార్థవాది): బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో శు క్రవారం టీబీ ఎక్సరే శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే, సాయంత్రం, రాత్రి వేళల్లో జ్వరం వస్తున్నవారు, తగ్గినా వారు, ఆకలి మందగించడం తదితర లక్షణాలు ఉన్నవారు టీబీ ఎక్సరే వైద్య శిబిరంలో పాల్గొనాలని కోరారు. బషీరాబాద్ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి, నవల్గా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని పైన సూచించిన లక్షణాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీబీ క్షేత్రస్థాయి పర్యవేక్షకులు రహీత్ శిబిర ఏర్పాట్లు చూసుకుంటున్నారు.

నంగారెడ్డి, జూన్ 8 (యుదార్థవాది): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంగారెడ్డి జిల్లా కంది మండలం లో గురువారం చిన్నాపూర్ గ్రామం లో ఊరు రా చెరువుల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ హెూదాలలో విధులు హెూదాలో విధులు నిర్వహించా నన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామం రెండు మూడుసార్లు విజిట్ చేశా మన్నారు. నాడు ఉమ్మడి మెదక్ జిల్లా జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో కరువు కాటకాలు ఉండేవని చెప్పొన్నారు. ఢ్రాగు సాగునీటి సమస్య ఉండేదని తెలిపారు. ఎద్దలబ్బతో ఊరునీరు పార్యాడు చేసేవాళ్లం,బోరే వేయించాలంటే జియాలజిస్టుల సమస్యలు ఉండేవన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ జరిగింది.తద్వారా తూములు అలుగులు బాగు చేసుకున్నామన్నారు. ఇప్పుడు మెదక్ జిల్లా మూడు జిల్లాలుగా ఏర్పడిందని అన్నారు.ఒక్క సంగారెడ్డి జిల్లాలో నే రెండు లక్షలు టన్నుల వరి ధాన్యం పండించే స్థాయికి ఎదిగిందని నేను ఆశ్చర్యపడినని అన్నారు. మేనిలో కూడా చెరువులు నిండుకుండలదర్శనమిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన విధానం ద్వారా వ్యవసాయం ఒక పండగ సాగుతుందన్నారు. ఊరూరా చెరువుల పండుగకు రెండు గ్రామ వాళ్ళ ప్రజలు వచ్చి పండుగ జరుపు కోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పొన్నారు. ఇది ప్రజల విజయమన్నారు. ఈ దశాబ్ది ఉత్సవాలు మిగిలిన 14 రోజులు ప్రతిరోజు పండగలా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభాస కార్యదర్శి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 13 వేల ధాన్యం పండితే నేడు రెండు లక్షల పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందని తెలిపారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా సాధ్యమైంది అన్నారు.జిల్లాలో త్రాగునీటికి సాగునీటికి ఇబ్బందులు లేవని తెలిపారు. రెండు పంటల తర్వాత కూడా చెరువులు కళకళలాడుతున్నాయన్నారు. అంతకు ముందు చెరువుల పండగకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభాస కార్యదర్శిని కంది చిన్నాపూర్ గ్రామ ఆడబిడ్డలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. అనంతరం కంది గ్రామం నుండి చిన్నాపూర్ చెరువు వరకు మంగళ బాజాలతో బతుకమ్మలు గౌరమ్మల, పోతురాజులు, జాలర్ల ప్రదర్శనలతో, కోలాటాలు,డప్పుల చెప్పుథతో, కట్ట మైసమ్మ అమ్మవారి టెంపుల్ వరకు ఊరేగింపుగా ఊర పండగ సాగింది. కట్ట మైసమ్మ గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభాస కార్యదర్శి కట్టమైసమ్మ గుడి వద్ద మొక్కలను నాటారు. చెరువులో గంగాదేవి అర్చన గజమెత్తి పూజ మహా మంగళ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభాస కార్యదర్శి ని గ్రామ ప్రజలు గజమాలతో సన్మానించారు. కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు ప్రభాస కార్యదర్శిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లింగ్ చైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నరవరి,సర్పి రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పిటిసిలు ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో పిల్లల్లో జ్ఞాపక శక్తి పెరుగుతుంది

ముగిసిన ఉచిత వేసవి క్రీడల శిబిరం

తిరుపతి, జూన్ 8 (యుదార్థవాది): వేసవి సెలవుల్లో మొదలైన ఉచిత క్రీడల శిక్షణా శిబిరాలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై. ప్రవీణ్ మాట్లాడుతూ క్రీడలతో పిల్లలకు జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు. గత నెల 7వ తేదీ నుండి తిరుపతి జిల్లా వివిధ ప్రాంతాలలో జరుగుతున్న వేసవి ఉచిత క్రీడాకారుల శిక్షణ శిబిరాలు ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమం స్థానిక తిరుపతి ఎస్వీసో హెాంగనందు కూడా మాస్టర్ విజయకుమార్ అధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ సోస్టర్స్ అథారిటీ చీఫ్ కోచ్ సయ్యద్ తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్, కోశాధికారి జే.వి.ని.హెచ్.సాయి సందర్శించి కరాటే క్రీడాకారులు అందరికీ సర్టిఫికెట్లని అందజేశారు. రాయలసీమ కరాటే పోటీల్లో పాల్గొన్న వారు పథకాలు సాధించిన మెడల్స్ ని బహుకరించారు . ఈ సందర్భంగా చీఫ్ కోచ్ సయ్యద్ మాట్లాడుతూ అన్ని క్రీడలకు సంబంధించి దాదాపు 50 ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలలో 2000 మంది అలాగే 10 మంది సోస్టర్స్ అథారిటీ శిక్షకుల అధ్వర్యంలో 500 మంది మొత్తం దాదాపు 2500 మంది క్రీడాకారులు తిరుపతి జిల్లా సోస్టర్స్ అథారిటీ అధ్వర్యంలో శిక్షణ శిబిరాలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని, స్నేహపూర్వ పిల్లల్ని కొంతసేపు వ్యాయామం చేస్తూ క్రీడలు ఆడడం వలన వారి జ్ఞాపక శక్తి పెరుగుతుందని,వారు ఉద్గానంగా ఉంటారని ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకారని. క్రీడాకారులు మిగతా విద్యార్థిని విద్యార్థుల కన్నా మెరుగుగా ఉంటారని కేవలం ఇంట్లో కూర్చుని సెల్ఫోన్లతో ఆడుకునే వారిలో ఏకాగ్రత రుగ్మతలు ఉండడం గమనించినని కోరారు. ఈ కార్యక్రమంలో కూటో మాస్టర్స్ జి.అనిల్ కుమార్, టి.ప్రసాద్ కే.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

స్థాయీ సంఘంలో బిల్లుల ఆమోదం

నగర మేయర్ స్థాయీ సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, జూన్ 8 (యుదార్థవాది): విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం గురువారం స్థాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 22 అంశాలు, 2 టేబుల్ అంశాలు పొందుపరిచారు, అందు టేబుల్ అంశాలతో పాటు అన్ని అంశాలు ఆమోదం పొందాయని చైర్పర్సన్ తెలిపారు. ప్రజారోగ్యవ విభాగానికి సంబంధించి ,జి-20 సదస్సు కు, చందనోత్సవానికి అదనంగా తాత్కాలికంగా పారిశుద్ధ్య పనులకు సిబ్బంది నియామకం, 30 రోజులలో రోడ్ టు రోడ్ చెత్త వాహనం ఏర్పాటు, పారిశుద్ధ్య కార్మికులను ప్రధానమంత్రి జీవన బీమా, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వర్తకాలకు ప్రీమియం చెల్లింపునకు, విలీన పంచాయతీలోని సిబ్బంది కొనసాగింపు, 30 రోజులకు తాత్కాలికంగా పదుల నియామనకు కావలిసిన సిబ్బంది, వాహనము ఏర్పాటుకు, పొరుగు సేవలకు సేవా రుసుం చెల్లింపు సుమారు రూ.114.50లక్షలు ఆమోదం తెలిపారు, ఐ.టి.విభాగపు టిలీకాన్ఫరెన్స్ నిర్వహణకు రూ. 8.00లక్షలు, ఉద్యోగుల సర్వీసుకు సంబంధించి 17, 18, 19 అంశాలు షరతులతో కూడిన అనుమతులు మొదలైనవి ఆమోదం తెలిపారన్నారు. రెవెన్యూ విభాగానికి చెందినా లీజుల పొడిగింపుతో పాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్.వి.నన్నాని చారు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, సీఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, కనక మహేశ్వరి, శివప్రసాద్, సిహోలం, అర్బీని కృష్ణ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో చెరువుల పండగ..

హాజరైన ఎంపీ నామ నాగేశ్వర రావు

తల్లాడ, జూన్ 8 (యుదార్థవాది): రైతులను అన్ని విధాల ఆదుకుంటున్న కెసిఆర్ పైపే నేడు యావత్ దేశ రైతాంగం వెన్నంటి ఉందని, అందరి చూపు కెసిఆర్ వైపే ఉందని బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తల్లాడ లోగురువారం జరిగిన చెరువుల పండుగ కార్యక్రమంలో నామ పాల్గొని మాట్లాడారు.సందర్భంగా జరిగిన భారీ ర్యాలీలో నామ రాజ్యసభ ఎంపీలు బండి పార్థసారథి రెడ్డి,రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తో,బతకమ్మ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ నామ మాట్లాడుతూ 75 ఏళ్ల లో జరగని అభివృద్ధి కెసిఆర్ నాయకత్వంలో కేవలం తొమ్మిది ఏళ్లలోనే జిల్లాలో సాధించా మని,ఇంకా పరిచేలా జరిగిందని పేర్కొన్నారు.గతంలో అన్నపూర్ణగా 46 వేల పై చిలుకు చెరువులు పునరుద్ధరించడం వల్ల పూర్వవైభవాన్ని సంతరించుకున్నాయని అన్నారు.నేడు ఎందాకాలంలో సైతం సీళ్ల తో కళకళలాడు తున్నాయని అన్నారు.ఒకప్పుడు ఎందాకాల వచ్చిందంటే పశువులకు సీళ్ల పెట్టలేక సంకలకు వెళ్లి పశువులను అమ్ముకోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ నేడా పరిస్థితికి భిన్నంగా కెసిఆర్ చెరువులను పునరుద్ధరించిన వల్ల ఎందాకాలంలో సైతం చెరువులు నిండా సీళ్లు ఉన్నాయని,పశువుకి పుష్కలంగా నీరు, మేత లభిస్తుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని, రాపున్న కాలంలో కేసీఆర్ కు అండగా నిలిచి మళ్లీ మూడోసారి సీఎం చేసుకొని, మిగిలిపోయిన అభివృద్ధినిచేసుకోవాలనిఅన్నారు.మాయమాటలు, మోసపు మాటలు చెప్పే వారిమాటలు నమ్మకుండా కేసీఆర్‌కు అండగాఉండాలి అన్నారు .ప్రపంచంలోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి ఎక్కడా జరగలేదని, పక్క రాష్ట్రాల్లో సైతం తెలంగాణ అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీలు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డీసీఎంసీ చైర్మన్ రాయల శేషగిరిరావు,రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు, స్థానిక పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ డైరక్టర్లు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు అందరూ పాల్గొన్నారు.

కేసీఆర్ దూర దృష్టితో చెరువుల్లో జలకళ

మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, జూన్ 8 (యుదార్థవాది): ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో రాష్ట్రంలో మిషన్ కాకతీయతో చెరువుల్లో పూడికతీతతో జలకళ నెలకొందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వ అధ్వర్యంలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూర చెరువుల పండుగలో మీర్పేట్ చందన చెరువు, బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ పోచమ్మకుంట చెరువు కట్టపై చెరువుల పండుగ ఘనంగా నిర్వహించిన కార్యక్రమాలకు మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బోనాలతో మహిళలు, పోతరాజుల విన్యాసాలు,బాణసంచా పేలుళ్లతో, విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా జరిగాయి. బతుకమ్మలు అడుతూ మహిళలు, తెలంగాణ ఉద్యమ పాటలతో చెరువుల పరిసర ప్రాంతాలు దద్దరిల్లాయి. ఈ సందర్భంగామంత్రిమాట్లాడుతూమఖ్యమంత్రికెసిఆర్ మార్గదర్శనంలో మహేశ్వరం నియోజకవర్గంలో చేపట్టిన చేపట్టిన గొలుసుకట్టు చెరువుల సుందరీకరణ నత్యాలితాలు ఇప్పిందని అన్నారు. గతంలో చెరువులు దుర్గంధంతో ఉండేవని, ప్రస్తుతం సుందరీకరణతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు, వృద్ధులు సేదతీరుతున్నారని, రెండు కార్పొరేషన్ల ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం ఇస్తున్న సత్ఫాలితాలతో ప్రజలు దాని ఫలాలు అందుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, దీప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి బడంగ్ పేట్ దీప్యూటీ మేయర్ ఇక్రమ్ శేఖర్, ఇరు కార్పొరేషన్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు, బడంగ్ పేట్, మీర్పేట్ కమిషనర్లు కృష్ణమోహన్ రెడ్డి, సీహెచ్ నాగేశ్వర్, అధికారులు బీఆర్ఎస్ అధ్యక్షులు రామిరెడ్డి రెడ్డి, అర్జల కామేష్ రెడ్డి, పాల్గొన్నారు.

బషీరాబాద్ లో చెరువుల పండుగ

తాండూరు, జూన్ 8 (యుదార్థవాది): బషీరాబాద్ మండల కేంద్రంలోని బషీరాబాద్ బస్ డాట్ వెంబడి, మండల పరిధిలోని జీవన్ గ్రామంలోని చెక్ డాం దగ్గర ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్వర్యంలో గంగా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మలను తయారుచేసి నీటిలో వదిలేశారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగానే ఊరు రా చెరువుల పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు రైతులకు మేలు చేయాలనే సద్దుదేశంతో మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను సమూలంగా తీర్చిదిద్దారని తెలిపారు. తద్వారా చెరువులలో నీటి శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సర్పంచ్ ప్రియాంక ప్రవీణ్ కుమార్, జీవన్ గ్రామ గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయతో.. భూగర్భ జలాలు పెరిగాయి

నీటిపారుదల శాఖ ఈఇ సుందర్

తాండూరు, జూన్ 8 (యుదార్థవాది): మిషన్ కాకతీయ పథకం విమర్శలనెదుర్కొని తద్వారా చెరువులలో నీటి నిల్వపర్యం పెరిగిందని నీటిపారుదల శాఖ ఈ ఈ సుందర్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్దిఉత్సవాల్లోభాగంగాతిరగరచెరువులపండుగను పురస్కరించుకుని తాండూరు మండల పరిధిలోని బెల్కటూర్, చిట్టిగూపూర్ తదితర గ్రామాలలో నీటినిపారుదల శాఖ ఏ.ఈ సాయిబన్ను, వర్క్ ఇన్స్పెక్టర్ పాషా అధ్వర్యంలో చెరువుల పండుగ కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. ముఖ్యఅతిథిగా నీటిపారుదల శాఖ ఈఇసోఅరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళలు బోనాలతో చెరువుల దగ్గర చేరుకుని, గంగమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలను నీటిలో వదిలేశారు. ఈ సందర్భంగాఈ.ఇసుందర్‌మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు మంచి ఉద్దేశంతో మిషన్ కాకతీయ పథకం ద్వారా గ్రామాలలోని చెరువులలో నమగ్ర పనులు నిర్వహించి, చెరువులలో నీటి సామర్థ్యాన్ని పెంచారని చేస్తున్నారు. తద్వారా రైతులకు పంటలు పండించడానికి చెరువులలోనీరిరు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామాలలోని ప్రజలు, వర్క్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, శ్రవణ్ కుమార్, వెంకటేష్, సాయప్ప, పాల్గొన్నారు.

వికారాబాద్, జూన్ 8 (యుదార్థవాది): మాజీ మంత్రి దా.ఏ.చంద్ర శేఖర్ తన నియోజకవర్గ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందించడానికే సదుద్దేశంతో తన పుట్టినరోజు సందర్భంగా లక్షల్లో ఖర్చు చేసి సూతన అంబులెన్స్ వాహనాన్ని గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అందించి ప్రారంభించారు. ఆసుపత్రికి అంబులెన్స్ వాహనాన్ని అందించడం సంతోషకరంగా ఉందని, ప్రజలకు ఈ విధంగా సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావించారు. అంబులెన్స్ అస్పత్రి అవసరాలో ఎల్లవుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

అనంతగిరిలో పెట్రోల్ బంక్ ప్రారంభం

అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి

అరకు వ్యాలీ, జూన్ 8 (యుదార్థవాది): అనంతగిరి మండల కేంద్రంలో బడిటీఏ పాడేరు ఆధ్వర్యంలో నిర్మించిన హిందుస్తాన్ పెట్రోలియం బంక్ ప్రారంభోత్సవం గురువారం అట్టహాసంగా జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బడిటీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ అరకులో పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చర్మన్ జల్లిపల్లి సుభద్ర అరకు లోయ తానన సభ్యులు శెట్టి పాల్గున, దినరి గంగారాజు సర్పంచి, స్థానిక ఎంపీటీ శెట్టి నీలవేణి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం బంక్ ప్రారంభించారు.బంక్ నిర్వహణను బడిటీఏ నేరుగా చేపడుతుందని స్థందనకో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా నిబ్బందిని పూర్తి పారదర్శకతతో నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బంక్ ప్రారంభ సందర్భంగా అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి వాహనానికి పెట్రోల్ పోసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీ గెట్టి గంగాధర్ స్వామి, కో అప్షన్ సభ్యుడు షేక్ మదీనా ట్రైబల్ వెల్ఫేర్ ఈ.వేణుగోపాలరావు,డి ఈఈ సుబ్బారావు, ఏపీటీ కుమార్ అసిస్టెంట్ రామ్ భాయ్, డిపూల్ అసిస్టెంట్ పాయుడు స్థానిక ఎస్సై రాము వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై చట్టపరమైన చర్యలు

విజయనగరం, జూన్ 8 (యుదార్థవాది): విజయనగరం మండలం పరిషత్ కార్యాలయంలో బాల్యవి వాహాలు నిషేధం చట్టం 2006 పై అవగాహన సదస్సు నిర్వహించారు. సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన కేవిఆ అప్పారావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం స్థాయిలో వీఆర్వోలు మహిళా పోలీసులు ఐసిడిఎస్ ఉద్యోగులు బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలని వివాహం జరిగేటప్పుడు హఠాదిడిగా వెళ్లకుండా ముందస్తు సమాచారం తెలుసుకుని అడ్డుకట్ట వేయాలని ఆయన సూచించారు. బాల్యవివాహాలు నివారణకు స్థానిక ప్రజాప్రతినిధుల సహాయ సహకారం తీసుకోవాలని ఆయన కోరారు. పిల్లలందరూ చదువుకునే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలలందరూ చదువుకుని బంగారు భవిష్యత్తు వారి సొంతం చేసుకోవాలని ఉన్నత విద్యావంతులుగా మారాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తుందని నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలను అన్ని వసతులతో తీర్చిదిద్దిందని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి.పాపలీడు విఆర్వో జి.వెంకటరావు ఐసిడిఎస్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



దేవరుప్పుల, జూన్ 8 (యుదార్థవాది): దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భాస్కీపక రాములు అంజమ్మ కుమారుడు నరేష్ మాధురి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్సు సావిత్రి మల్లేష్, అధ్యక్షులు మండల అధ్యక్షులు దయాకర్, మండల అధికార ప్రతినిధి సుదీగేలా హనుమంతు గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి వెట్టినారెడ్డి, ఎంపీటీసీ కవిత రత్నాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి పెళ్లి మహేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహ లక్ష్మి పథకం ప్రారంభం

- మోర్తాడ్, భీంగల్, పడగల్,బాల్కొండ లో ఇండ్లు ఈనెలలో గృహ ప్రవేశం చేసుకుంటాం
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ, జూన్ 08 (యుదార్థవాది): బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, భీంగల్, పడగల్,బాల్కొండ గ్రామాల్లో ఈ జూన్ నెలలోనే వారానికి ఒక గ్రామం చొప్పున గృహ ప్రవేశం చేసుకుంటామని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు.చీర్నార్ మండలం పడగల్,బాల్కొండ మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను

గురువారం నాడు మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేసారు.బాల్కొండ నియోజకవర్గంలో మొత్తం పది ప్రాంతాల్లో 1200 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని అందులో ఇప్పటికే 800 ఇళ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. మరో 400 ఇళ్లు పురోగతిలో ఉన్నాయని త్వరలోనే అవి కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. మోర్తాడ్ గ్రామంలో వచ్చే వారంలో ప్రారంభం చేసుకుంటామని తర్వాత భీంగల్, పడగల్, బాల్కొండ లో ఇళ్ళు ఈనెలలో

కేంద్రీయ విద్యాలయ నిజామాబాద్ లో..

నూతన విద్యా విధానంపై సదస్సు

నిజామాబాద్, జూన్ 8 (యుదార్థవాది): దేశంలో చేపడుతున్న నూతన విద్యా విధానంపై ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తరీజు కేంద్రీయ విద్యాలయ నిజామాబాద్ లో సదస్సు నిర్వహించారు. కేంద్రీయ దీనిలో భాగంగా విద్యాలయ నిజామాబాదులో జూన్ 1 నుండి 15 వరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన్ భాగీదారీ కార్యక్రమాలలో భాగంగా తరీజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశాన్ని కేంద్రీయ విద్యాలయ వెంకటేశ్వరరావు వివరించారు. ఈ సూతన విద్యా విధానం, భారతీయ విద్యా విధానాన్ని ప్రపంచానికి అనువదిస్తూ మానవ వనరులను తయారు చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సదస్సులో భాగంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ గురించి ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర విద్యాలయ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఉపయోగపడేవిధంగా ఇలాంటి సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. సూతన విద్యా విధానం ప్రామాణ్యాన్ని, ఆయన వివరిస్తూ, సూతన విద్యా విధానం ప్రకారం సరియైన రీతిలో పిల్లలకి పాఠాలు చెప్పి ప్రివేషన్ స్టేజి వచ్చే వరకు వాళ్ని అన్ని రకాలుగా నిష్ణాతులుగా తయారు చేయాలని ఆయన తెలిపారు. దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర

మోదీ సూతన విద్యా విధానం ద్వారా నిపుణులైన విద్యార్థులను తయారు చేయాలని సంకల్పించారని, దానికి మనమంతా సహకరించాలని ఉద్భోధించారు. ఈ సదస్సులో ఫౌండేషన్ స్టేజ్లో కావలసిన బోధన ఉద్దేశాలు, విధానాల గురించి కేంద్రీయ విద్యాలయ ఆధ్యాపకులు శ్రీమతి శ్రీ ప్రియ, శ్రీ సాయి ప్రసాద్, కుమారి అన్నపూర్ణ, శ్రీమతి శాగుప్త, అఖిలేష్ వేర్లేరు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో వివరించారు. జైట్ కాలేజ్ లెక్చరర్ శ్రీ సంజీవరావు గారు ఉపాధ్యాయ విద్యలో సూతన విద్యా విధానం ద్వారా రాబోతున్న మార్పులను తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ మరియు తెలంగాణ భోద్యత గుర్తింపు పొందిన పలు పాఠశాలలకు చెందిన ప్రాథమిక మరియు పూర్వ ప్రాథమిక భోధన చేసే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బషీరాబాద్ లో బడిబాట ప్రారంభం

నిరంతర సమగ్ర బోధనే మా ధ్యేయం ప్రధానోపాధ్యాయులు శేషగిరి

తాండూరు, జూన్ 8 (యుదార్థవాది): విద్యార్థులలో దాగి ఉన్న మేధో శక్తిని వెలికి తీసి, మేధో శక్తిని పదును పెట్టడమే ఉపాధ్యాయుల ధ్యేయంగామబడిబాటనిర్వహించడం. జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు శేషగిరి వెల్లడించారు. బషీరాబాద్ మండల పరిధిలోని మంతన్ గౌడ్ తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి ఉపాధ్యాయ బృందంతో కలిసి బడిబాట కార్యక్రమంలో భాగంగా తండాలోని ఇంటింటికి సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు. తమ పాఠశాలో విద్యార్థులకు కావలసిన మానసిక, మేధోపరమైన శక్తి, శారీరక ఎదుగుదలకు సంబంధించిన నైపుణ్యాలను నేర్పించుకు ఉపాధ్యాయులు అహర్నిశలూ కృషి చేస్తామన్నారు. ప్రభుత్వము అందించిన విద్య కార్యక్రమాలతో బాటు ఉపాధ్యాయుల అమసర్పి బట్టి ఎప్పటికప్పుడు ప్రత్యేక పొరతతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోద్పాటు అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం ఫౌండేషన్ లిటరసీ నిమ్మరని అనే కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులు అన్ని విష యాలను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించామని అదేవిధంగా జిల్లా విద్యాధికారిణి రేణుకా దేవి మౌఖిక ఆదేశాలను పాటిస్తూ వేసవిలో కూడా వేసవి పతన శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు తగిన అంశాలను నేర్పించ గలిగామని వారు పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో తమ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం జరిగిందని, ఇది హర్షించదగ్గ విషయమని వారు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం గురుకుల పాఠశాలకు ఐదు మంది విద్యార్థులు రాత పరీక్ష ద్వారా ఎంపిక కావడం గమనార్హం. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి ఉపాధ్యాయుల కృషి ముఖ్యులు తోపాటు, విద్యార్థుల నిరంతర సాధనే దీనికి ప్రధాన కారణమని గర్వు చేశారు. తల్లిదండ్రుల, విద్య కమిటీ గ్రామ పెద్దలు యువజన సంఘం సభ్యుల సహకారం మరింత గొప్పదని వారి సేవలను వివరించారు. అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారానే పై విజయాలు సాధించగలుగుతున్నామని పాఠశాలకు చచ్చిన ప్రతి విద్యార్థిని వృక్షితగంగా ప్రత్యేక చొరవతో విద్యాపరమైన కార్యక్రమాలు చేపటి పాఠశాల సంపూర్ణ అభివృద్ధికి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని కాకుండా చుట్టువక్కల గ్రామాల నుండి విద్యార్థుల ప్రవేశాలు ఆశిస్తున్నామని వారు తెలిపారు.

మత్స్యకారులను సన్మానిస్తున్న కొండూరి, సర్పంచ్ రాజు

- నర్మాల గ్రామంలో ఏర్పాటుచేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో మాట్లాడుతున్న కొండూరి
- మత్స్య రంగానికి.. ఊపిరి పోసిన కేసీఆర్
- నర్మాలలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు
- ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో టెస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

గంధీరావుపేట, జూన్ 8 (యుదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీ రావుపేట మండలం నర్మాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాలలో భాగంగా గురువారం రోజున పెద్ద ఎత్తున బోనాలు బతుక మ్మలతో మహిళలు గ్రామము నుండి ఎగువ మానేరు కట్ట మైసమ్మ వద్దకు డీజే చప్పుళ్ల తో ర్యాలీగా వెళ్లారు. కట్ట మైసమ్మకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు.స్వరాష్ట్రంలో మత్స్యరంగానికి ఊపిరి పోసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురు వారం గంధీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు

కట్ట మైసమ్మ వద్ద ఏర్పాటుచేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో రవీందర్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్యరంగానికి ఊపిరి పోసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. మండలెందలో ఎగువ మానేరు ను నింపిన ఘనత కేసీఆర్ దే నని, ప్రత్యేక చొరవతో గుక్కెడు మం నీళ్ళ కోసం గోస పడ్డ ప్రాంతం పచ్చని పంట పొలాలతో కళకళలాడు తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులవృత్తుల వారికి పెద్ద పీట వేస్తూ ఆర్థికంగా ఎదగటానికి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అన్ని జలాశయాలు, చెరువులు నిండు కుండల తయారయ్యయని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లే విధంగా రాష్ట్రంలో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు అన్నారు. మత్స్య కారులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారన్నారు. చేపల మార్కెటింగ్ కు జెట్ లెట్లు,ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీల్డర్ వాహనాలు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద యొక్క సమగ్ర అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017 నుండి 2022- 23 ఆర్థిక సంవత్సరం వరకు సమీక్ష మత్స్య అభివృద్ధి కింద 1000 కోట్లు ఖర్చు చేసిందన్నారు. తొందరలోనే నర్మాకాల పంటలకు మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి నీరు విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్మాల సర్పంచ్ ఎదబోయిన రాజు, ఉపసర్పంచ్ పురం శోభారాణి, ఎంపీటీసీ గొర్తి బాలామణి, రైతుబం సమితి మండలాధ్యక్షుడు ధూసలోయిన రాజేందర్ వార్డు సభ్యులు, సొక్ డైరెక్టర్ పురం రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రూకు, అధికారులు నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఏఐటీయూసీ రాయకుల రేమండ్

గోదావరిఖని (యుదార్థవాది): సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను శ్రమ దోపిడి నుండి విముక్తి చేసి, వారిని పర్మనెంట్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఏఐటీయూసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శనగల శ్రీవాస్ డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఆఫీసు ఆవరణలో ఏర్పాటు చేసిన చలో కొత్తగూడెం కరపత్రం విడుదల కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ జూన్ 9 న కోల్ బెల్ట్ ప్రాంతమైన మంచిర్యాల జిల్లా లో పర్యటన కు వస్తున్నందున సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సింగరేణి యాజమాన్యం కు తగిన ఆదేశాలు జారీ చేసే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, పని స్థలాల్లో పొశర్యం కరువయ్యాయని, హాస్పిటల్ పొశర్యం సరిగా లేదని, సంక్షేమ వచ్చిన లాభాల్లో వాటా ఇవ్వడం లేదని తెలిపారు. సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను ఇబ్బందులతో పోషించుకుంటున్నారని, పర్మనెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని,వెట్టి చాకిరి చేస్తూ, శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారని, కాని రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. శేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 11 న చలో కొత్తగూడెం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజయ, వెగుమ్మ లాలయ్య, దిలీప్, దుర్గమ్మ ,మధుర, దేవమ్మ కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెరువుల పండగ కాదు చెరువుల దండగ పండుగ

తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేశ్

గోదావరిఖని (యుదార్థవాది): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో జనగాం గ్రామంలోని చెరువు వద్దర కట్ట మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి ఊరూరా చెరువుల పండగ కాదు, చెరువుల దండగ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒకప్పుడు 45,541చెరువులు ఉండేవని,కాని ప్రస్తుతం 20వేల చెరువులు కబ్జాకు గురై కనుమరుగయ్యాయని అన్నారు. మిషన్ కాకతీయ పేరుతో 45,531 చెరువుల పూడిక మట్టి తీసివేశ,వందో పేరుతో 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని,2015 సంవత్సరం నుండి 2018 వరకు 27 వేల చెరువులు మాత్రమే పూడిక మట్టి తీసి,18000 చెరువులకు పూడిక తీయకుండా 20,000 కోట్ల రూపాయలు కాంట్రాక్టరు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల జేబులోకి వెళ్లాయని ఆరోపించారు.మిషన్ కాకతీయ చెరువుల పూడిక మట్టి కార్యక్రమంలో సాగు చేసుకుంటున్న దళితులు,బీసీ, వృత్తిదారులు భూములు కోల్పోయారని అన్నారు.చెరువుల ద్వారా పేదలు,బడుగు బలహీన వర్గాలు భూములు కోల్పోతే భూస్వాములు,పెత్తందారులుమాత్రం వ్యవసాయంలో బాగుపడ్డారని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని,భూమి లేని వారికి భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం లింగయ్య,జక్కుల కవిత, కాదాసి సాయి రాజు, అఖిల వర్కు పాస్టుల రజక,ఆరకోటి లక్ష్మి,నూనె కనకలక్ష్మి,అలగం రహీమ్,సెండ్ర కుమార్,రాజేశ్వరి, మహేశ్వరి, అంజమ్మ,కనకయ్య,దాసరి కనకయ్య జనగామ ప్రజలు పాల్గొన్నారు.

బాయమ్మపల్లి గ్రామంలో విగ్రహ ప్రతిష్ట

పెద్దపల్లి, జూన్ 8 (యుదార్థవాది): ఓదెల మండలం బాయమ్మపల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి, బొడ్రాయి పోచమ్మ గుడి,విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రీంసెగర్ రెడ్డి మాజీ పదల రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్ పేటలో చెరువుల పండుగ

హాజరైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు

బాగ్ అంబర్ పేట జూన్ 8 (యదార్థవాది) తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం బాగ్ అంబర్ పేట మోహిని చెరువు పండుగ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. సీటిపోరుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మలు, బోనాలతో తరలివచ్చారు. ఈ వేడుకల్లో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని కట్టిన ఉన్న అమ్మవారికి పూలదండ వేసి పూజలు జరిపారు. మహిళలు బతుకమ్మలు ఆడి అనంతరం మోహిని చెరువు సీటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ శాఖ అధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేసేందుకు ఎక్కడికక్కడ ఈ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ధయించారని అన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లో దశాబ్ది ఉత్సవాలు మందుగుల బరుపుకుంటున్నారని చెప్పారు. మిషన్ కాకతీయ కింద 2018 లో రూ. 10.07 కోట్లతో మోహిని చెరువు పునరుద్ధరణ, పూడికతీత పనులు చేపట్టగా అవి పూర్తయ్యాయని, ముంపు విషయం తమ నాయకుడు కాపడలోనే సీఎం కేసీఆర్ నేల కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని చెరువులను పునరుద్ధరించారన్నారు. మోహిని చెరువు విషయానికి వస్తే మాజీ కార్పొరేటర్ బి. మధుసూధన్ సహకారంతో నిధులు వచ్చేలా చేయడం జరిగింది. ఎయిర్ సెనాయుధంలో వారి సీకరేజ్ లైన్ ను ఇందులో కలపడంతో చెరువు మొత్తం మురుగుతో నిండిపోతున్నదని తెలిపారు. అట్టి మురుగునీరు చెరువులో కలవకుండా ఉండేందుకు పక్క నుంచి వెళ్లేలా ఒక పెద్ద పైపులైను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వానకాలం లోపల ఆ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు అలాగే తాయు బాగా దేకపోవడంతో వాన కాలంలో వరద వచ్చి లోతట్టు ప్రాంతాలైన అంబర్‌పేట డివిజన్లోని భాస్కానగర్, ప్రేమ్ నగర్, పటేల్ నగర్ ముంపునకు గురవుతున్నారుని, ఆ సమస్య పరిష్కారానికి రూ .22 కోట్లతో నూతనంగా నాలాను నిర్మిస్తున్నామని చెప్పారు. పనులు పూర్తయితే ముంపు సమస్య తప్పుతుందని పేర్కొన్నారు. హెచ్ఎన్ సాగర్ నుంచి కూడా నీళ్లు వచ్చి ఈ చెరువులో చేరుతున్నాయని, అట్టి నీటిని కూడా రాకుండా చేస్తే చెరువు గీరు పరుతుభంగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే ఇక్కడ మినీ ట్యాంక్ బండ్ ఇలా తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ఎంసి పీసి వెంకగోపాల్, ఎ ఎం ఓ హెచ్ ధ్యోతయ్, వాటర్ వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్ రావు, మేనేజర్ రోహిత్, ఓయూ ఇన్స్ట్రక్టర్ ఛానర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలను అవమానించిన కేసీఆర్

ప్రభుత్వం ప్రకటించిన లక్ష ఆర్థిక సహాయం పద్మశాలీలకు వర్తింపజేయాలి
ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు గుప్త డిమాండ్

ఉప్పల్ జూన్ 8 (యదార్థవాది) ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం చేనేత కార్మికులకు చేనేత వృత్తి కోల్పోయి ఇతర వృత్తులలో స్థిరపడిన వారికి వర్తింపజేయాలని ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.రఘు రాష్ట్ర ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీసీ 15 కులాలని లబ్ధిదారులుగా చేయడమే కాకుండా పద్మశాలీలను విస్మరించి ముఖ్యమంత్రి కేసీఆర్ పద్మశాలి ద్రోహిగా అతని కుమట బద్దిని గమనించాలని విజ్ఞప్తి చేశారు. పద్మశాలి కుల నాయకులారా చేనేత కార్మికులారా ఒకసారి ఆలోచన చేయండి లక్ష రూపాయలు మాకు ఏమి ఇవ్వకున్నా పర్వాలేదు కానీ చేనేత బంధ ప్రకటించమని పెద్ద ఎత్తున నిరసనలు చేయాలని రఘు కోరారు. నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యేలకు ఉద్యమం ద్వారా నిరసనలు తెలియజేయవలసిందిగా, మన హక్కులను మనం సాధించుకునే వరకు మన వాటా మనకి ఇచ్చేవరకు పోరాటం చేయాలని కుల నాయకులకు చేనేత కార్మిక నాయకులకు, చేనేత బంధు ఇవ్వని ఎలల రాబోయే ఎంఎల్ఎ లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం భాయమని పేర్కొన్నారు. ఇప్పటివరకు పెద్దలు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఏలే నరేంద్ర, తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన సిరిపురం యాదయ్య లను అవమానించిన ద్రోహి కేసీఆర్ ను పద్మశాలీలు తగిన గుణపాఠం చెప్పాలని రఘు పిలుపునిచ్చారు. పద్మశాలీలను అవమాన పరుస్తూ టీసీల కులాలలో ఉన్న 15 కులాలకు లక్ష రూపాయల ప్రకటించి పద్మశాలీలను విస్మరించినందుకు కెసిఆర్ కు తగిన బుద్ధి చెప్పా లన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన కొల్లూరు పోలీస్ స్టేషన్

రేపు ప్రారంభంచనున్న మంత్రి హరీష్ రావు
తీరమ్మమల్లికార్జున స్వామి విశ్వకర్మ దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం, జూన్ 8 (యదార్థవాది) తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ముంజూరు అయిన కొల్లూరు పోలీస్ స్టేషన్ ను ఈనెల 10న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం సాయంత్రం ఉస్మాన్ నగర్ పరిధిలోని మున్సిపల్ వార్డు కార్యాలయం ఆవరణలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ ను ఆయన పరిశీలించారు.శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో మెరుగైన శాంతిభద్రతలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నూతన పోలీస్ స్టేషన్ ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పోలీస్ స్టేషన్ భవనంతో పాటు తెల్లాపూర్ లో నూతనంగా నిర్మించ తలపెట్టిన దేవాలయం,మల్లికార్జున స్వామి దేవాలయం,విశ్వకర్మ దేవాలయాల నిర్మాణాలకు మంత్రి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహిస్తున్నామని తెలిపారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమరెడ్డి,మియాపూర్ ఏసిపి నరసింహారావు,ఏవి సంజయ్, స్థానిక కౌన్సిలర్ దర్శి లలిత సోమరెడ్డి,కొల్లూరు, కోఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లికి బిఎల్ఆర్ సాయం

ఎంబీబీఎస్ విద్యార్థినికి కాలేజీ ఫీజు చెల్లింపు

పాపన్నపేట జూన్ 8 (యదార్థవాది) మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన నర్సింహా రావు ఆలో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి కూమార్తె ఎస్.గీతాంజలి మెడిసిన్ సీటు సంపాదించి మెదక్ మెడికల్ కాలేజీ ఛమ్మంలో మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని ద్వితీయ సంవత్సరం చదువుతుంది. మొత్తం ఐదు సంవత్సరాల ఫీజు ను చెల్లిస్తామని ప్రకటించిన నేపథ్యంలో మొదటి సంవత్సరం ఫీజు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చెల్లించిన బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బందాల లక్ష్మారెడ్డి ద్వితీయ సంవత్సరం ఫీజు ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న బందాల లక్ష్మారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దాదిగారు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి,మల్లాపూర్ డివిజన్ కంటోన్మెంట్ కార్పొరేటర్ కటార్ల భాస్కర్, బాబు, నరేష్ కాలాల అంజి ,ప్రవీణ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

నత్త నడకగా వరద కాలువ పనులు

'ఎగుడు దిగుడుగా పైప్ లైన్ పర్యాటం

గోల్కొండ జూన్ 8 (యదార్థవాది) గోల్కొండ డివిజన్ లోని దుర్గా నగర్, న్యూ అంబేద్కర్ నగర్ కేవారు బస్తీలలో జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపట్టిన వరద నీటి కాలువ అభివృద్ధి పనులు నత్తనడకగా సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిసారి వర్షం వచ్చినప్పుడు వరద నీరు బస్తీలను ముంచేస్తుతూ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జీహెచ్ఎంసి అస్సుఫాకానగర్ సాయిబాబా టెంపుల్ నుండి దుర్గ నగర్ వరకు కొత్తగా వరద నీటి కాలువను అభివృద్ధి చేస్తుంది. జీహెచ్ఎంసి రెండు నెలల క్రితం పనులు ప్రారంభించిన ఇప్పటికీ పూర్తి కాలేదని బస్తీ మహిళలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా పైప్ లైన్ను ఎగుడుదిగుడుగా ఏర్పాటు చేశారని, బస్తీలు కిందికి ఉండగా పైపులు మీదికి ఏర్పాటు చేస్తారని వారు ఆరోపించారు. పైపులైన్ ఇలా ఉంటే వరద నీరు ఎలా వెళ్లందని వారు అధికారులను ప్రశ్నించారు. వర్షాకాలం సమీపిస్తున్న పనులు పూర్తి చేయలేదని, పరిస్థితి ఇలాగే ఉంటే తాము తిరిగి వరద ముంపుకు గుర్తై అవకాశం ఉందని వారు అందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను సత్వరంగా పరిష్కరించాలని బస్తీ మహిళలు విజ్ఞప్తి చేశారు.

పండేవాగు డ్రైన్ పనులు ప్రారంభం

నిర్మాణ పనులకు 10 కోట్ల నిధులు మంజూరు 'మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

మణికొండ జూన్ 8 (యదార్థవాది) మణికొండ మున్సిపల్ పంచవటి కాలనీ నుండి నెక్నాంపూర్ వరకు పండెం వాగులో పారుతున్న మురుగునీరు వరద నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్.ఎన్.డి.పి కింద పది కోట్లతో చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను పంచవటి కాలనీ దర్గం డ్రైవర్స్ కమ్మూని సర్వేంద్ర వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిలో కలిసి ప్రారంభించడం జరిగింది.కార్యక్రమంలో టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రాచుకృష్ణారెడ్డి కౌన్సిలర్లు పసుల రాజు చౌహన్ లక్ష్మీ నారాయణ ఈజీ ఈఇ ఎస్.ఎన్.డి.పి మున్సిపల్ అధికారులు ఆల్ కాలనీస్ పెదరేషన్ అధ్యక్షులు నీతారాం ధూపాలా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

భనంచిన రామకృష్ణారెడ్డి

రాజేంద్రనగర్ జూన్ 8 (యదార్థవాది) మణికొండ మున్సిపల్ పరిధి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినిలు పీ.మహేశ్వరి 9.7 మార్కులతో జీ.నిత్యా 9.3 మార్కులతో వరస తరగతిలో ఉత్తీర్ణత సాధించారు.స్థానిక టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణ రెడ్డి వారిలో ఒకరికి ఉన్నత చదువులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రాగా, శ్రీ చైతన్య కాలేజీలో ఎంఏసీ కోర్సులో చేర్పుకొని ఫీజులో రాయితీ కల్పిస్తానని ప్రిన్సిపల్ సంపత్ ముందుకు రావడంతో విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబి లక్ష్మణ్ రావు దివిప్ కక్కడ్ అమ్మాయిల కుటుంబ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ సాయిక సహకార సభ్యుడు గంగాధర్ శాస్త్రి తదితరులు న్నారు.

తక్కువ ధరకే కార్పొరేట్ వైద్యం

ప్రియా స్మైల్ దంత వైద్యశాల ప్రారంభం

కాప్రా జూన్ 8 (యదార్థవాది) చర్లపల్లి డివిజన్ పరిధి చక్రిపురంలో తెలంగాణ డెంటిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మార్తినేని ప్రియాంక ఆధ్వర్యంలో గురువారం ప్రియా స్మైల్ దంత వైద్యశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సుప్రసిద్ధ సిస్ డాక్టర్ వీరమంచినేని రామకృష్ణ, జీహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ ఎన్. యాదగిరి రావులు విచ్చేసి అసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రియా స్మైల్ డెంటల్ హాస్పిటల్ లోని ప్రతి వైద్య పరీక్షలు నాణ్యమైన వైద్యం అదిస్తామని, పేదలకు తక్కువ ధరకే కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు ఈషాన్, దీపక్, నవీన్, సంతోష్, వెంకట పరమాపాద్, రమేష్ బాబు, అప్పారావు, వెంకట్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

ఉచిత మినరల్ వాటర్ ప్లాంటు

పటాన్ చెరు జూన్ 8 (యదార్థవాది) పటాన్ చెరు పట్టణంలో మార్కెట్ యార్డ్ యందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి గోదారి అంజి రెడ్డి ఉచిత మినరల్ వాటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మార్కెట్ ఏర్పాటు చేసి సుమారు ఇరవై సంవత్సరాలు మందిరీభ్ర నరఘర సదుపాయం లేదని రైతులు,వ్యాపారులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పడం జరిగిందని వెంటనే ఈ ఉచిత మినరల్ వాటర్ ప్లా నిచ్చి చేస్తున్నామని ప్రతి గరువారం అందుబాటులో ఉంటారని దీనిని ఈ మార్కెట్లో ఉన్న రైతులు వ్యాపారులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి బైద్ర కుమార్ కన్నీవర్ కొలుకూరు రాజశేఖర్ రెడ్డి కోకన్వీనర్ శ్రీనివాస్ గుప్తా పటాన్చెరువు పట్టణ అధ్యక్షులు నాగరాజు ప్రధాన కార్యదర్శి నరేష్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత,బిజెపి నాయకులు మల్లేష్,భూపాల్ రెడ్డి,రమేష్ గుప్తా, కటిక శ్రీను,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యసేవలు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాస్

ఆప్షత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్

గంధరావుపేట జూన్ 8 (యదార్థవాది) గ్రామీణ ప్రాంత వైద్యం మెరుగెంది. ఎరగోరి పచ్చ గోలి సంచి రోగాల నిర్ధారణకు ప్రత్యేక పరీక్షలు చేసి స్పెషాలిటీ దవాఖానాలో వసతులు రూపొదిద్దుకుంటున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐఎస్ గ్రేడ్ చేస్తూ 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మారింది. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పేషంట్ల కాకిడి పెరిగిపోయింది. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు రోజు 100 మంది ఓపి 10 ఐపీ పేషెంట్లు వస్తున్నారని, అవసరమున్న వారికి వైద్య పరీక్షలు(రక్త పరీక్షలు) నిర్ధహిస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. వైద్య విధాన పరిషత్ ప్రకారము 30 పడకల ఆసుపత్రిలో, ఈసీజీ, ఎక్స్ రే, స్కానింగ్ ఆపరేషన్ థియేటర్ వంటి అత్యధిక సేవలతో పాటు గైనకాలజిస్ట్, సర్జన్ అనస్థీసి వంటి ప్రత్యేక సేవలు అవసరం ఉంటాయి. ఫార్మసిస్టు(1) స్టాఫ్ నర్స్(12) హెడ్ నర్స్ ఉండాలి కానీ ఇక్కడ ముగురు నర్సులు మాత్రమే పని చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని మండల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుకున్నారు. ప్రభుత్వ దవాఖానాలో రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.

ఆగినవర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

పామర్రు జూన్ 8 (యదార్థవాది) పామర్రు నియోజకవర్గం పమిడి ముక్కల మండలం సూర్యుడు ఉదయించక ముందే ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం.పామర్రు నియోజకవర్గం పమిడి ముక్కల మండలం ఆగినవర్రు సచివాలయం పరిధిలో బుధవారు గారెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి మన ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. గ్రామ సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ ప్రజా మద్దతుతో దిగ్విజయంగా ముందుకు సాగుతున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలె అనిల్ కుమార్ .

సాహితీ పురస్కారాల ప్రదానం

అంబర్ పేట, జూన్ 8 (యదార్థవాది) ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివంగత కొడవలి నత్యనారాయణ తన ధర్మపత్ని తెలుగు భాషా సాహితీ సేవా చేస్తున్న ఆదుగురు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీ జయ రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని సన్మాన గ్రహీతలను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత కొడవలి నత్యనారాయణతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారి రచనలైన నడివి నక్షత్రాలు, హృదయనాదం అనే కావ్యాలను ప్రశంసించారు. అనంతరం రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ తన తండ్రి గారి జ్ఞాపకార్థం అన్నా ఫౌండేషన్ స్థాపించి సంస్థను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బడే సాహి వ్యవహరించగా డాక్టర్ వరలక్ష్మి, శ్రీదేవి నాయుడు, అబ్బర్ నవలీ, రామకృష్ణ చంద్రమౌళి, జె వి కుమార్, ఆర్ పవిత్ర లు సన్మానిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాచపంద్ర జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బిఎన్ కుమార్,అన్న ఫౌండేషన్ సభ్యులు కొండా లోకేష్, మందళి, కన్నా, సత్య, శ్రీను, విజయ్, నవీన్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

ఉప్పల్ జూన్ 8 (యదార్థవాది) ఆల్వాల్ బసిడిన్ ప్రాశాక్ష పరిధిలోని ఉప్పల్ సెక్టార్ ఉప్పల్ హిల్స్ అంగన్ వాడి కేంద్రంలో గురువారం అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బసిడిన్ సూపర్వైజర్ పార్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ హిల్స్ అంగన్వాడి కేంద్రం టీచర్ విజయలక్ష్మి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని ట్రాక్టర్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి డ్రైవ్‌లో నెంబర్ ప్లెట్ లేని వాహనాలను గుర్తించి సుమారు 40 ట్రాక్టర్‌లకు సంబర్లు రాయించడం జరిగిందని ఎస్సై మహేష్ తెలిపారు.

-గంభీరావుపేట, జూన్ 8 (యదార్థవాది)

గోదావరిఖనిలో బడిబాట ప్రారంభం

గోదావరిఖని, జూన్ 8 (యదార్థవాది) బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా గురువారం మేదరి బస్తి, కళ్యాణ్ నగర్-2 సెంటర్ పరిధిలో నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేరే విధంగా పోషకులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత బోధన చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ తో పాటు పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఉమరాణి, వాణి, హెల్పర్లు రాధ, రాజేశ్వరి. ఏఎన్ఎం స్వప్న, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

మహిళల.. లయన్స్ క్లబ్ ప్రమాణస్వీకారం

గోదావరిఖని, జూన్ 8 (యదార్థవాది) సామాజిక ప్రగతికి మహిళలు పట్టు గొమ్మలని, సేవ దృక్పథంతో మహిళలు ముందుకు సాగాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంత సేవ సంకల్ప రంగంలో చిరు దివ్వెలా వెలుగొందాలని పలువురు పేర్కొన్నారు. రామగుండం లయన్స్ క్లబ్ మహిళల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం రాత్రి గోదావరిఖని లయన్స్ భవన్ లో ఘనంగా జరిగింది. మగువ లయన్స్ క్లబ్ నూతనంగా ప్రెసిడెంట్ గా డాక్టర్ టి.లక్ష్మి వాణి, సెక్రటరీగా జి.సునీత, ట్రెజరర్ గా ఎ.శశికళ, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ సంక్షేమ రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా పి.అర్చన రావు, డైరెక్టర్లుగా క్యాస జయ, యతిరాజ్ భవాని, రంగు శ్వేత, రంగు రజిత, స్వరూప పటేల్ లతో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ రేకుల పల్లి విజయ, సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ సింహరాజు కోదండ రాములు, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ నడిపెల్లి వేంకటేశ్వర్ రావు లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలు లయన్స్ క్లబ్ బాధ్యులు సోమారపు లావణ్య, డాక్టర్ వనజా రాపోల్, బంక రామస్వామి, జయ ప్రకాష్ చాన్ద, సమ రాజేంద్ర ప్రసాద్, మంద వెంకట రమణ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాసన్, తిలక్ చక్రవర్తి, బండ బాబు రావు, ఆశోక్ కుమార్, ఊట్ల, బుర్ర మధుసూధన్ రెడ్డి, మెర బద్రేశం తదితరులు పాల్గొన్నారు.

ఓవర్ బర్డెన్ తొలగింపుకు.. సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

గోదావరిఖని, జూన్ 8 (యదార్థవాది): సింగరేణి డ్యైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి.కె.శ్రీనివాస్, డ్యైరెక్టర్(పి.అండ్.పి) జి.వెంకటేశ్వర్ రెడ్డి సింగరేణిలో ఉపరితల గనుల నుండి ఓవర్ బర్డెన్ తొలగింపు సంబంధించి అన్ని ఏరియాల జియంలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణిలో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులకు సంబంధించి ఏరియాల వారీగా నిర్దేశించిన ఓవర్ బర్డెన్వెలికితీత కు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది. ఉపరితల గనుల నుండి ఓవర్ బర్డెన్ తరలింపు పనులు వేగవంతం చేయాటానికి తీసుకోవలసిన చర్యలు, రానున్న వర్షాకాలంలో ఓవర్ బర్డెన్ వెలికితీతకు సంబంధించిన పనులు, ఓవర్ బర్డెన్ తరలింపు సమయం లోపాటించవలసిన రక్షణ చర్యలు గురించి చర్చించారు. జీడికే ఓసీఓ ఓపెన్ కాస్ట్‌లో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులకుసంబంధించిన కాం(టాక్టర్స్) చేపడుతున్న మట్టి తరలింపు పనులను అడిగి తేలుసుకున్నారు. ఓ.బి రిమూవల్ మీదనే బొగ్గు వెలికితీత ఆధారపడి ఉంటుందని కావున ఉపరితల గనులలో ఓ.బి రిమూవల్ కాం(టాక్టర్స్) కీలక పాత్ర వహిస్తారని డైరెక్టర్స్ తెలిపారు. ఓ.బి రిమూవల్ సమయంలో తగిన రక్షణను పాటిస్తూ పనులను నిర్వహించాలనిసూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్జి 1 ఏరియా జీఎం కార్యలయం నుండి డ్యైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి.కె. శ్రీనివాస్, డ్యైరెక్టర్(పి.అండ్.పి) జి.వెంకటేశ్వరరెడ్డి ఏజీఎం (ఐ.ఈ.డి) అంజనేయులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు..

రాష్ట్ర మత్స్యశాఖ సమాఖ్య చైర్మన్ రవీందర్

సిరిసిల్ల, జూన్ 8 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలల్లో చేపల ఆహార పండుగను రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్ హాజరయ్యారు. చేపల ఆహార స్టాళ్లను సందర్శించి మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన దశాబ్ద కాలంలో మత్స్యకారుల కుటుంబాల జీవితాల్లో సమూల మార్పులు వచ్చాయని. ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుచూపు ఆలోచనలతోనే చెరువులను పునరుద్ధరించి, కాళేశ్వరం నీళ్ళతో నిండుకుండలా చేసి వాటిలో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసి, మార్కెటింగ్ చేసుకోవడానికి వాహనాలను కూడా ఇచ్చారన్నారు. ముదిరాజు మత్స్య కారులు, గంగపుత్రులు సోదరభావంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కోరారు.చెరువులు,జలాశయాలు ఆక్వా కల్చర్ లో సాగు

చేసే మత్స్య కారులు ఆధునిక పద్ధతులు అవలంభించి లాభాల బాటలో నడవాలని పిలుపునిచ్చారు.మంత్రి కేటీఆర్ కృషితో సిరిసిల్ల ప్రాంతములో వస్తున్న ఆక్వా హబ్ దేశంలో అతి పెద్దదని,మన మత్స్య కారులకు చాలా ఉపాధిని పెంచుతుందని మత్స్య సహకార సంఘాల సభ్యత్వ నమోదు, లైసెన్స్ ల నమోదులో కొన్ని సమస్యలు వున్నాయని వాటిని ముఖ్యమంత్రి, మంత్రి తలసాని శ్రీనివాస్ సహకారంతో పరిష్కారం చేస్తామన్నారు. నన్ను గుర్తించి ఈ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా నియమించిన ముఖ్య మంత్రి కెసిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ముదిరాజ్ మత్స్య కారులతో పాటు,ఇతర కుల మత్స్య కారులను సమన్వయం చేస్తూ వారి పురోభి వృద్ధికి. పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య అధికారులు, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రణవేని లక్ష్మణ్, జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి,జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి స్వామి, ఉపాధ్యక్షులు రంగు అంజయ్య,వంకాయల కార్తీక్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు రాము, రామచంద్రం, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దేవయ్య ముదిరాజ్ నాయకులు పాల్గొని చైర్మన్ కు ఘనంగా సన్మానం చేశారు.

ముస్తాబాద్ లో బడిబాట ప్రారంభం

పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి కేజీ టు పీజీ పనుల పరిశీలించిన డీఈవో

ముస్తాబాద్, జూన్ 8 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఈసరి రవీందర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎలిమినేటి రమేష పాల్గొని పలువురు విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించడం జరిగింది."మన ఊరు మన బడి"పనులను పరిశీలించి పనులు వేగంగా పూర్తిచేసి దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం రోజున ప్రారంభోత్సవం జరుపుకునే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.కేజీ టు పీజీ భవన నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో అనేక సదుపాయాలు కల్పించబడు తున్నాయని రెండు జతల ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లాంటి అనేక మౌలిక సదుపాయాలు వివిధ సంస్థల చేయూతతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు మీ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో మాత్రమే చేర్పించి పిల్లల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మకళ, కోఆర్డినేటర్ రమ, ఉపాధ్యాయులు రాజ్ మహ్మద్,లక్ష్మణ్, కరుణ,మానస, ఎంఆర్సిసిసిఓ తుమ్మ రాజేందర్, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్విఎంసిలో.. క్లినికల్ డెవలప్మెంట్ పై సదస్సు

తిరుపతి, జూన్ 8 (యదార్థవాది) ఎస్ వి వైద్య కళాశాలలో క్లినికల్ డెవలప్మెంట్ సర్వీస్ ఏజెన్సీ వర్క్ షాప్ దిగ్విజయంగా రెండు రోజులు నిర్వహించారు. గురువారం ఎస్.వి.వైద్య కళాశాలలో క్లినికల్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ఏజెన్సీ సి డి ఎస్ ఏ) ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (టి హెచ్, ఎస్,టి ఐ) తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ(ఎస్ వి ఎం సి) సహకారంతో మంచి క్లినికల్ ప్రాక్టీస్(జి సిపి) కరెంట్‌పై రెండు రోజుల శిక్షణా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి వచ్చిన ప్రిన్సిపల్ అడ్వైజర్ ప్రొఫెసర్ వైకే గుప్తా, ఎయిమ్స్ న్యూఢిల్లీ మాజీ అధ్యక్షులు న్యూ డ్రగ్స్ అండ్ క్లినికల్ ట్రైల్స్ అనే అంశం మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ట్రైనింగ్ లో పాల్గొన్న వైద్య ఉపాధ్యాయులకు విసిదీకరించి క్లుప్తంగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. వైద్య ఉపాధ్యాయులు ఈ ట్రైనింగ్ వలన రోగికి అందిస్తున్న వైద్యము, ఔషధాలు ఏ ఏ క్రమంలో ఇవ్వాలి, భారతదేశంలో క్లినికల్ ట్రయల్స్ పరిశోధన నిర్వహించడానికి నియంత్రణ, నైతిక అవసరాలు. ప్రోగ్రామ్ అవసరాలను భారతదేశంలో క్లినికల్ రీసెర్చ్ క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడానికి అవసరమైన అన్ని ముందస్తు పరిజ్ఞానం గురించి చర్చించడంపై దృష్టి పెట్టింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రముఖ అధ్యాపకులతో పాటు వంద మంది పాల్గొన్నారు. ఎస్ వి వైద్య కళాశాల నుండి వైద్య అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్) డాక్టర్ వసుంధర దేవి, వైద్య అధ్యాపకులు, క్లినికల్ ట్రైల్స్ చేయడానికి ఈ సామర్థ్యం తెలిపారు. సామర్థ్య అభివృద్ధి వ్యాయామం ఎక్కువ ప్రజా ప్రయోజనాల కోసం క్లినికల్ పరిశోధన,ట్రయల్స్‌కు నాయకత్వం వహిస్తుంది. ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ సుచేత బెనర్జీ కృందకర్, డాక్టర్ వందనాదాన్లా, ప్రత్యేక ఆహ్వానితులుగా మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ బయోటెక్నాలజీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ డాక్టర్ కృష్ణ ప్రశాంతి, తిరుపతి, వారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో బయోటెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఉపయోగాలు గురించి క్లుప్తంగా వివరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ దివ్య, యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రతిభా ప్రవంతి, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్వో. వీర కిరణ్ పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

- పట్టాభిసీతారామచంద్రస్వామివారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట
- భక్తి శ్రద్ధలతో ఘనంగా హోమం

గోకవరం, జూన్ 8 (యదార్థవాది) గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో ఈ నెల 10వ తేదీన పట్టాభి సీతారామచంద్రస్వామివారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రామాలయ కమిటీ తెలియజేసింది. ఈ ప్రతిష్ట మహోత్సవాలు పురస్కరించుకుని వేదపండితులు శ్రీమన్నారాయణాచార్యులు యాజ్ఞకములో, కళ్యాణ చక్రవర్తి, ఎస్ టిపి శ్రీనివాస చార్యులు, కృష్ణమా చార్యులు,నేతి ఫణి తదితరుల మంత్రోచరణతో ద్వారతోరణ, ధ్వజకుంభఆరాధన, ప్రాతరారాదన, అర్చన, సేవాకాలం, చత్తుస్థానార్చన, అగ్ని ప్రతిష్ట, వేదాదిపారాయణ ములు, మూల మస్త్ర హోమం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పదో తేదీ ఉదయం అత్యంత ఘనంగా జరిగే స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు పురస్కరించుకుని విశేష అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతిష్టా మహోత్సవాలకు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ కోరింది. నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు సంబంధించి నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో ముప్పిడిశెట్టి బ్రహ్మాజీ దంపతులు, సర్పంచ్ బత్తుల వెంకటరామకృష్ణ దంపతులు, అయినాల సత్యరామకృష్ణ దంపతులు, కొత్తపల్లి సత్యనారాయణ దంపతులు, బొద్దపు చంద్రరావు దంపతులు పీటలపై కూర్చుని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జాజుల రామకృష్ణ, మాజీ సర్పంచ్ కోలా విజయలక్ష్మి, సోడసాని వెంకటేష్, గెడ్డం హరి ప్రసాద్, దేశాల శ్రీను, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ, స్థానికులు పాల్గొన్నారు. పదవ తేదీ నుండి ద్వారతోరణ, ధ్వజ కుంభారాధన, ప్రాతరారాదన, అర్చనా సేవా కాలం, విగ్రహ ప్రతిష్టానంతరం పూజ కార్యక్రమాలతో పాటు మహా పూర్ణాహుతి, మహాకుంభ ప్రోక్షణ, శాంతి కళ్యాణం జరుగుతాయని, అనంతరం తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు, ఆచార్య సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు పురస్కరించుకుని విశేష అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామస్తులు, భక్తులు, ప్రతిష్టా మహోత్సవాలకు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ కోరింది.

పోతుగల్ లో చెరువుల పండగ..

- సర్పంచ్ గౌతమ్ రావు ఆధ్వర్యంలో నిర్వహణ
- బోనాలు,బతుకమ్మలతో ఊరేగింపు
- డప్పుల చప్పుళ్ళతో బైండ్ల వారి చిందులు

ముస్తాబాద్,జూన్ 8 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో సర్పంచ్ తన్నీరు గౌతంరావు ఆధ్వర్యంలో ఘనంగా చెరువుల పండుగను నిర్వహించడం జరిగింది.దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం బతుకమ్మలు, బోనాలతో డప్పుల చప్పుళ్లు బైండ్ల వారి ఆటల మధ్య గ్రామస్తులంతా ఊరేగింపుతో చెరువుల వద్దకు తరలి వెళ్లారు. గ్రామ దేవతలు పోచమ్మ, నల్లపోచమ్మ,కట్టమైసమ్మలకు జడత పట్టడం వంటి కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు,నిర్వహించారు. కరువుతో గ్రామ ప్రజలు,రైతులు వలసలు వెళ్లకుండా ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు, కుంటలు నింపి సాగునీరు తాగునీరు అందించిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని నాయకులు,ప్రజలు కొనియాడారు.పట్టణాలతో పాటు గ్రామాలను అభివృద్ధి చేసి గ్రామాలలో వ్యవసాయంతో రైతులకు,ప్రజలకు ఉపాధి దొరకడంతో ప్రజలంతా రైతుల పండుగ,చెరువుల పండగలను కెసిఆర్ ఆలోచనలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని,గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని గౌతంరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ సహకార సంఘం చైర్మన్ బావురావు,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్,ఎంపీటీసీ బాలకిషన్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలనర్సయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది,నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం చిన్నరావిరాల గ్రామంలోని కొత్తకుంట చెరువు వద్ద నిర్వహించిన చెరువు పండుగ, బోనాలు మరియు బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కొలను శేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్వేత, పంచాయతీ సెక్రెటరీ ప్రేమలత, గ్రామ మహిళలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసారు.

-అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 8 (యదార్థవాది)

ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

దేవరుప్పుల, జూన్ 8(యదార్థవాది): దేవరుప్పుల మండలాలలోని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల'లో భాగంగా 'చెరువుల పండుగ'లను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగానే సింగరాజుపల్లి గ్రామంలో చెరువు కట్ట వద్ద కట్టమైసమ్మకు మేకలను,కోళ్లను బలిచ్చి చెరువులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు పెద్ద ఎత్తున బోనాలు,బతుకమ్మలతో కట్టమైసమ్మ వద్దకు కోలాటలాడుతూ తీసుకువచ్చి చుట్టూ బతుకమ్మలను పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా ఆడారు.గ్రామాలలో ఉన్న చెరువులన్ని అందంగా ముస్తాబవ్వగా చెరువుల దగ్గరున్న కట్టమైసమ్మ గుడులు రంగురంగుల పూలతో,సువాసనలు వెదజల్లుతూ అలంకరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రముఖులు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో కాడెద్దు మృతి

దేవరుప్పుల, జూన్ 8 (యదార్థవాది) దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండ గ్రామ శివారులో వ్యవసాయ బావి వద్ద భూక్యా కోరి తండ్రి బన్న కాడెద్దు ట్రాన్స్ఫార్మర్ తాకి మృతి చెందింది. గత నాలుగు సంవత్సరాలుగా తనకు వ్యవసాయ పనులకు ఎంతగానో ఉపయోగపడే తన కాడెద్దు మృతి చెందడంతో కన్నీరు మున్నీరు గా కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. వ్యవసాయ పొలంలో ట్రాన్స్ఫార్మర్ చేతికి అందేవిధంగా ప్రమాద కరంగా ఉన్నప్పటికీ విద్యుత్ అధికారుల సమాధానం ఈ ట్రాన్స్ఫార్మర్ మా పరిధిలో గత రెండు నెలల క్రితమే వచ్చింది. అనే సమాధాన మివ్వండం గమనార్హం. ఇకనైనా విద్యుత్ అధికారులు మేల్కొని ఇటు వంటి ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్ లను తొలగించండానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.విద్యుత్ అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

ప్రజాగర్జన ప్రచార వాహనాలు ప్రారంభం

ఖమ్మం, జూన్ 8 (యదార్థవాది): భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11వ జరగనున్న ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు.గురువారంఖమ్మం సిపిఐ కార్యాలయం వద్ద ప్రజాగర్జన సభ ప్రచార వాహనాలను సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాగర్జన పేరిట కొత్తగూడెం ప్రకాశం మైదానంలో 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందు కొరకు గడచిన నెల రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో సమావేశాలను పూర్తి చేసినట్లు హేమంతరావు తెలిపారు. కరపత్రాలు, గోడ రాతల ద్వారా ప్రచారం నిర్వహించామని చివరి దశలో ప్రతి మండలంలోనూ ప్రజాగర్జన సభ జయప్రదం కోరుతూ ప్రచార వాహనాల ద్వారా ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మంజిల్లాలోని ప్రతి గ్రామంలోనూ ప్రచార యాత్రలు సాగుతాయని హేమంతరావు తెలిపారు. ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, కె.నారాయణ, అజీజీపాషా, చాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.